APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక


ఆంధ్ర జననాడు

ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా, మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176


సంపుటి :01 సంచిక : 117 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/ మంగళవారం-05 - మే - 2026

## రెండ్రోజులు వర్షాలు - ఉక్కపోత నుంచి ఉపశమనం!



### రాష్ట్రంలో విభిన్న వాతావరణం

### ఓ వైపు ఎండలు, మరోవైపు వర్షాలు

అమరావతి : రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో మూడు రకాల వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓ వైపు ఎండలు, మరో వైపు ఉక్కపోత, ఇంకో పక్కన వర్షాలు, ఈదురుగాలులు వీస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ తెలిపారు. ఆదివారం ఈ సీజన్ లో అత్యధికంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరులో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపారు. అదే విధంగా కొప్పెరపాడులో మిగతా..2లో

## బీఆర్ఎస్ నేతల ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు..



సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మన్నే క్రిశాంక్‌ని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ధ్వజమెత్తారు.

సంగారెడ్డి, మే 4 : సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మన్నే క్రిశాంక్‌ని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ధ్వజమెత్తారు. ఆయనపై 35 కేసులు పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్, సోషల్ మీడియాపై పెట్టిన శ్రద్ధలో ఒక్క పైసా అయిన.. మిగతా..2లో

## తమిళనాడు ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఏపీ మాజీ సీఎం జగన్



- నటుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపిన జగన్
- తొలి ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా నిలవడం గొప్ప విషయమని ప్రశంస
- బెంగాల్ ఫలితాల నేపథ్యంలో దీదీకి సానుభూతి ప్రకటించిన జగన్

అమరావతి : దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ముఖ్యంగా తమిళనాడులో నటుడు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే సంచలన ప్రదర్శన చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు.

## ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్..

## సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

- ఏపీ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్లుగా నిలపాలన్న సీఎం చంద్రబాబు
- పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ తప్పనిసరి
- రవాణా వ్యయం తగ్గింపు అత్యంత కీలకమని స్పష్టీకరణ
- పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి
- ప్రతి జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్.. యువతకు ఉపాధి కల్పన




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే స్థానిక ఉత్పత్తులను ప్రపంచ స్థాయి బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, వాటికి ప్రపంచ మార్కెట్ కల్పించేందుకు అవసరమైన పటిష్ఠమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్ క్లస్టర్ల' ఏర్పాటుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఈ క్లస్టర్లు చోదకశక్తులుగా మారాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లకు సమగ్రమైన లాజిస్టిక్స్ కనెక్టివిటీని అందించడం అత్యంత కీలకమని సీఎం నొక్కిచెప్పారు. మిగతా..2లో

## ఎన్నికల్లో ఎన్డీఏ విజయంపై

## లోకేశ్ అభినందనలు

### టీవీకే అధినేత విజయ్‌కు కంగ్రాట్స్

అస్సాం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ విజయంపై మంత్రి లోకేశ్ అభినందనలు

తమిళనాడులో విజయం సాధించిన విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్



అమరావతి : అస్సాం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించిన ఎన్డీఏకు, మరోవైపు తమిళనాడులో అద్భుతమైన ఎన్నికల ఆరంభం సాధించిన విజయ్ కి రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల తీర్పు అభివృద్ధి, స్థిరత్వం, దృఢ నాయకత్వంపై పెరుగుతున్న విశ్వాసాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని వెల్లడించారు. నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో వేగం, విస్తృతి, పారదర్శకతతో ఫలితాలు అందించే పాలనపై దేశం ఉంచిన నమ్మకాన్ని ఈ విజయం మరింత బలపరిచిందని వ్యాఖ్యానించారు. మిగతా..2లో

## తమిళనాట డీఎంకేకు అనూహ్య ఓటమికి కారణాలు ఏంటి?



- కీలక హామీలను అమలు చేయకపోవడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం
- విజయ్ టీవీకే సైలెంట్ సునామీపై తక్కువ అంచనా
- విజయ్ వైపు మొగ్గుచూపిన దళితులు, మైనార్టీలు, యువత

ఢిల్లీ : తమిళనాట ఎగ్జిట్ పోల్స్ తలకిందులయ్యాయి. అధికార డీఎంకే అనూహ్య పరాజయాన్ని చవిచూసింది.

## బంగాల్ లో బీజేపీ గ్రాండ్ ఎంట్రీ- తొలిసారిగా కమలం సర్కార్

## టీఎంసీ కోటను బద్దలు కొట్టిన కాషాయదళం

- బంగాల్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయాన్ని అందుకుంది.
- ఎన్నికల్లో కీలకం అవినీతి ఆరోపణలు, మహిళల భద్రత, హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ, జాబూ అమలు అంశాలే అస్త్రాలు
- లెఫ్ట్, కాంగ్రెస్ బలహీనతతో పుంజుకున్న కాషాయదళం



ఢిల్లీ : బంగాల్ రాజకీయాల్లో చరిత్రాత్మక మలుపు తిరిగింది. 15 ఏళ్ల పాటు అఖండ ఆధిపత్యంతో కొనసాగిన తృణమూల్ కాంగ్రెస్‌కు చెక్ పెడుతూ బీజేపీ ఘన విజయం సాధించింది. 'మా, మాటీ, మానుష్' నినాదంతో అధికారంలోకి వచ్చిన టీఎంసీ, అదే ప్రజల మధ్య విశ్వాసం కోల్పోయి ఓటమిని చవిచూసింది. 2021లో చేజారిన అవకాశాన్ని 2026లో బీజేపీ భారీ మెజారిటీతో అందిపుచ్చుకుని బంగాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

### ఉన్నతస్థాయి వరకు టీఎంసీ నాయకులపై అవినీతి ఆరోపణలు

బంగాల్‌లో బీజేపీ ప్రభంజనానికి ప్రధాన కారణం టీఎంసీ ప్రభుత్వంపై పెరిగిన ప్రజా వ్యతిరేకత. 15 ఏళ్ల పాలనలో కింది స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు వచ్చిన అవినీతి ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి.

## తమిళ రాజకీయాల్లో కొత్తశకం- విజయ్ సునామీతో

## కదలిన 'ద్రవిడ' పార్టీల కూసాలు

- దశాబ్దాల ద్విపార్టీ రాజకీయాలకు ముగింపు పలికిన ఓటర్లు
- సినిమాలను వదిలి రాజకీయాల్లోకి వచ్చిన విజయ్
- గెలుపులో యువత, మహిళలు, డిజిటల్ క్యాడర్ కీలక పాత్ర
- క్లియర్ ఐడియాలజీ, క్లీన్ ఇమేజ్ అభ్యర్థులు ప్లస్ పాయింట్




ఢిల్లీ : తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం ప్రారంభమైంది. ఐదు దశాబ్దాలుగా డీఎంకేఅన్నాడీఎంకే మధ్యే తిరిగిన అధికారం, ఇప్పుడు కొత్త నాయకుడి చేతికి చేరింది. సినీ రంగంలో అపారమైన ప్రజాదరణ పొందిన దళపతి విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయానికి దారి తీసిన ప్రధాన కారణాలేంటి అనే అంశంపై ప్రత్యేక కథనం. మొదటిగా, తమిళనాటలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ద్విపార్టీ వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగింది. 1967 నుంచి మిగతా..2లో

## దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది



- పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని..
- బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.
- దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు.

## రేవంత్ ప్రభుత్వాన్ని

## ఉక్కిరిబిక్కిరి చేస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు.
- శనగ పంట వచ్చి నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.




సంగారెడ్డి, మే 04: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు.

## తమిళనాడులో విజయ్ గెలుపుపై

## స్పందించిన కవిత

- రాజకీయ చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరమన్న కవిత
- ఈ విషయాన్ని తమిళ ప్రజలు నిరూపించారన్న కవిత
- ఈ దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపించారని వ్యాఖ్య




ఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవిత స్పందించారు. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి కొత్త రాజకీయ శక్తులు అవసరమని తమిళ ప్రజలు నిరూపించారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఉన్న వాళ్లతో విసిగిపోయాం. అధికార దాహోర్తులతో వేసారిపోయాం. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి 'కొత్త రాజకీయ శక్తులు' అవసరమని దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపారు" అని ట్వీట్ చేశారు. కవిత కూడా పది రోజుల క్రితం తన కొత్త పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే.

మొదటి పేజి తరువాయి

## తమిళనాడు ఎన్నికల ఫలితాలపై
# స్పందించిన ఏపీ మాజీ సీఎం జగన్

ఈ మేరకు జగన్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "నా ప్రియ సోదరుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు. రాజకీయాల్లోకి వచ్చి, తొలిసారి పోటీ చేసిన ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం నిజంగా గొప్ప విషయం. ప్రజాసేవలో మీరు ప్రారంభించిన ఈ కొత్త అధ్యాయంలో మీకు మరింత శక్తి, విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను. దేవుడు మీకు తోడుగా ఉండాలి" అని జగన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల సరళిని ఉద్దేశిస్తూ అక్కడి పరిణామాలపై కూడా జగన్ స్పందించారు. "దీదీకి నా సానుభూతి తెలియజేస్తున్నాను. గెలుపు బాటలో ఉన్న బీజేపీకి, ఇతరులకు అభినందనలు" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తాజా సమాచారం ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 22 స్థానాల్లో గెలిచి 175 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, తమిళనాడులో విజయ్ పార్టీ 19 స్థానాల్లో నెగ్గి, మరో 88 స్థానాల్లో ముందుంజలో ఉంది. మొత్తమ్మీద విజయ్ పార్టీ తమిళనాడులో ప్రభంజనం సృష్టిస్తోంది.

# రెండ్రోజులు వర్షాలు - ఉక్కపోత నుంచి ఉపశమనం!

46.1 డిగ్రీలు, మరో 16 జిల్లాల పరిధిలోని 286 మండలాల్లో 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

భానుడి భగభగల నుంచి ఉపశమనం - రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జోరు వానలు

ఇదిలా ఉండగా ఉత్తర కోస్తాలో ఈ నెల 5, 6 తేదీల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములతో కూడిన వర్షంతో పాటు గంటకు 50-60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ కోస్తాలో ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని సూచించింది. అదే విధంగా అక్కడక్కడా మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని, గంటకు 30-40 కి.మీ. వేగంతో దుమ్ముతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అక్కడక్కడ వేడి, తేమతో కూడిన అసౌకర్యకరమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. రాయలసీమలోనూ ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుండి మధ్యస్థ వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అక్కడక్కడ మెరుపులతో కూడిన ఉరుముగాలులు వీచే అవకాశం ఉందని, గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# రేవంత్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాం

సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు కేటీఆర్. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రకటించారు.

# దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది

కరీంనగర్, మే 4 : పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. ఈరోజు (సోమవారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు.


## తమిళనాడులో విజయ్ గెలుపుపై స్పందించిన కవిత

ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ శక్తుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని అభిప్రాయపడ్డారు. సాయంత్రం 4.30 గంటల సమయానికి టీవీకే పార్టీ 24 స్థానాల్లో నెగ్గి, 82 చోట్ల ఆధిక్యంలో ఉంది. అధికార డీఎంకే 13 స్థానాల్లో నెగ్గి, 58 సీట్లలో ముందంజలో ఉంది. అన్నాడీఎంకే 10 సీట్లు గెలుచుకుని, 46 స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది.

# బీఆర్ఎస్ నేతల ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు..

సీఎం శాంతిభద్రతలపై దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు. (సోమవారం) కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలుకు కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేరుకున్నారు. జైల్లో ఉన్న మన్నే క్రిశాంక్‌తో వారు ములాఖత్ అయ్యారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కేపీ వివేకానంద్, పాడి కౌశిక్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. నిన్న(ఆదివారం) కరీంనగర్‌లో పట్టపగలు జ్యువెలరీ షాపులో దాడి జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్‌కు పరువు, సిగ్గు అనేవి లేవని విమర్శించారు. తమ నేతలపై పోలీసులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రైవేటు ఆర్మీలా పని చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు, జర్నలిస్టుల ఫోన్లను పోలీసులు హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. తాము ఎవరెవరితో మాట్లాడుతున్నారో తెలుసుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టాలని కేటీఆర్ కోరారు.

# ప్రతీకారం... ఇలా కూడా!



పోటీ, పగ, ప్రతీకారాలతో జీవితాలను నాశనం చేసుకునేవారిని చూస్తుంటాం. కానీ తనలోని ప్రతీకార జ్వాలను దారిమళ్లించి మానవాళికి సరికొత్త ఆవిష్కరణను అందించిన ఒక వ్యక్తి స్ఫూర్తిగాథ ఇది. ఒక సాదాసీదా వ్యాపారి ప్రపంచ టెలీకమ్యూనికేషన్ రంగం గతినే మార్చివేసిన తీరు అనుసరణీయం. అది 1880వ దశకం. ఆల్మన్ బ్రౌన్ స్ట్రోగర్ అమెరికాలోని కన్సాస్ నగరంలో అంతిమ సంస్కారాలు నిర్వహించే వ్యాపారం చేసేవారు. శవపేటిక సమకూర్చడం దగ్గర నుంచి చివరి వరకు అన్ని పనులు ఆయనే చూసుకునేవారు. వ్యాపారం బాగానే సాగుతోందనుకుంటుండగా ఒక్కసారిగా తనకు క్లయింట్స్ నుంచి ఫోన్ కాల్స్ రావడం ఆగిపోయింది. మొత్తం నగరంలో ఆ పని చేస్తున్నది ఇద్దరే కాబట్టి కొంతమంది అయినా తనని సంప్రదించక తప్పదు కదా అని ఆలోచనలో పడ్డారు స్ట్రోగర్. టెలీకమ్యూనికేషన్ వ్యవస్థ ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందలేదు అప్పటికి. ఎక్స్ఛేంజ్‌లో ఆపరేటర్ కలిపితేనే ఎవరితోనైనా ఫోన్ మాట్లాడటం వీలయ్యేది. ఇదే స్ట్రోగర్ వ్యాపారానికి ఆటంకమైంది. అకస్మాత్తుగా క్లయింట్ల నుంచి ఫోన్లు ఎందుకు ఆగిపోయాయా అని ఆలోచించి, చివరికి అసలు కారణాన్ని స్వయంగా కనిపెట్టేశారు. ఆ నగరంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో పనిచేస్తున్న ఉద్యోగి తన ప్రత్యర్థి వ్యాపారి భార్య. తనకు వచ్చే ఫోన్ కాల్స్ అన్నింటిని ఆవిడ తన భర్తకు మళ్లిస్తోందని గుర్తించారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. సమస్య ఎక్కడుందో తెలిసింది. ఇప్పుడేం చేయాలి.. తన వ్యాపారానికి నష్టం కలిగిస్తున్న వారిపై ప్రతీకారం తీర్చుకోవాలి. కానీ ఎలా.. ఇక్కడే ఒక అద్భుతం జరిగింది. ఆయన అందరిలా ఆలోచించలేదు. తన పగను మరోరకంగా తీర్చుకోవాలని భావించారు. తనలాంటి మిగతా వారికీ అది ఉపయోగపడాలనుకున్నారు. అలా టెలీకమ్యూనికేషన్ రంగంలో ఓనమాలు కూడా తెలియని స్ట్రోగర్ దాని గతినే మార్చేశారు. మనుషుల ప్రమేయం లేని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రూపకల్పనకు ఉపక్రమించారు. సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేకపోయినా స్ట్రోగర్ సంకల్పం ముందు ఆ లోపం నిలబడలేదు. తన బృందం సహకారంతో మూడేళ్లు కష్టపడి ఆయన అనుకున్నది సాధించారు. ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పరికరం రూపొందించారు. 1891లో తన ఆవిష్కరణకు పేటెంట్ తీసుకున్నారు. 1892లో ప్రపంచంలోనే మొట్టమొదటి ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఇండియానాలో ఏర్పాటైంది. ఆపరేటర్ అవసరం లేకుండానే నేరుగా ఎవరికైనా ఫోన్ చేసుకునే సదుపాయం లభించింది. ప్రజలంతా ఆశ్చర్యచకితులయ్యారు. ఆయన రూపొందించిన పరికరాన్ని ఇప్పటికీ 'స్ట్రోగర్ స్విచ్' అనే పిలుస్తారు. అనంతర కాలంలో అది కొత్త సాంకేతికతకు దారులు సుగమం చేసింది. స్ట్రోగర్ లాంటి అనుభవం ఏ రంగంలోనైనా ఎవరికైనా ఎదురవ్వచ్చు. సమస్య పరిష్కారానికి సానుకూల ధోరణితో ఆలోచించగలిగితే మానసికంగా ప్రశాంతత కోల్పోకుండా ఉండవచ్చు. సమాజానికి సరికొత్త ఆవిష్కరణలూ లభిస్తాయి.

# ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

మొదటి పేజి తరువాయి

ఉత్పత్తుల తయారీ కేంద్రాలకు రోడ్డు, రైలు, పోర్టు మార్గాలను అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రవాణా వ్యయం తగ్గితేనే ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌లో పోటీతత్వం పెరుగుతుందని, అంతిమంగా పరిశ్రమలకు, రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ఈ క్లస్టర్లకు నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచించారు. సమీక్షలో భాగంగా విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) పథకం కింద చేపట్టనున్న పారిశ్రామిక, కెమికల్ పార్కుల అభివృద్ధిపై సీఎం అధికారులతో చర్చించారు. 2026-27 నాటికి ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్, ఈస్ట్ కోస్ట్




ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌తో పాటు 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై ప్రణాళికలను పరిశీలించారు పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు, రైతులకు కూడా అందాలని సీఎం ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను భాగస్వామ్యం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించేలా చూడాలన్నారు. 'పరిశ్రమలు-మౌలిక సదుపాయాలు-పర్యాటకం' అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. ప్రతి జిల్లాలో ఒక మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు వాటికి అనుబంధంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించి, ఏపీని అగ్రస్థానంలో నిలపాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధి జరగాలని, ఇందుకోసం యూనివర్సిటీల్లో హైబ్రీడ్ విధానంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తమిళ రాజకీయాల్లో కొత్తశకం- విజయ్ సునామీతో కదలిన 'ద్రవిడ' పార్టీల కూసాలు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో ప్రధానంగా డీఎంకే లేదా అన్నాడీఎంకే మాత్రమే అధికారంలో ఉండటం, అవినీతి ఆరోపణలు, కుటుంబ పాలన వంటి అంశాలు ఓటర్లలో విసుగును పెంచాయి. ఈ పరిస్థితుల్లో బలమైన మూడో ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు టీవీకే ఆశాకిరణంగా కనిపించింది.

### సిద్ధాంతపరంగా కూడా!

విజయ్ వ్యక్తిగత నిర్ణయాలు కూడా పార్టీ విజయానికి కీలకంగా మారాయి. తన కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే కోట్లాది రూపాయల రెమ్యునరేషన్ వచ్చే సినిమాలను పూర్తిగా వదిలేయడం ఆయనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తున్నానని ఇచ్చిన సందేశం ఓటర్లను బలంగా ఆకట్టుకుంది. ఇక సిద్ధాంతపరంగా కూడా టీవీకే స్పష్టమైన దిశను చూపించింది. మత, కుల విభజనలకు దూరంగా ఉండే సెక్యులర్ భావజాలం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లింది. పెరియార్, కామరాజర్, అంబేద్కర్ ఆలోచనలను సమన్వయం చేస్తూ అన్ని వర్గాలను ఆకర్షించే ప్రయత్నం చేసింది. ప్రధాన బలంగా ఫ్యాన్ బేస్ విజయ్‌కు ఉన్న భారీ ఫ్యాన్ బేస్ ఈ ఎన్నికల్లో ప్రధాన బలం అయింది. సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్ మక్కల్ ఇయక్కం క్రమంగా శక్తిమంతమైన రాజకీయ క్యాడర్‌గా మారింది. రక్తదాన శిబిరాలు, విద్యా సహాయం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. యువత మద్దతు టీవీకే విజయానికి కీలకం. మొదటిసారి ఓటు వేసిన యువత పెద్దఎత్తున విజయ్‌కు మద్దతు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, విద్యా సంస్కరణలు, పారదర్శక పరీక్షా విధానం వంటి హామీలు వారికి ఆకర్షణీయంగా మారాయి. మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు కూడా సైలెంట్ ఓటును టీవీకే వైపు మళ్లించాయి.

### ఓటర్లను ఆకట్టుకున్న విజయ్ వ్యక్తిత్వం

డిజిటల్ ప్రచారం కూడా పార్టీకి బలంగా పనిచేసింది. సోషల్ మీడియా వేదికల్లో విజయ్ అభిమానులు ముందుండి ప్రచారం నిర్వహించారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో ప్రజలకు చేరేలా చేశారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపింది. విజయ్ వ్యక్తిత్వం కూడా ఓటర్లను ఆకట్టుకుంది. సాధారణ జీవనశైలి, ప్రజల్లోకి వెళ్లి మమేకం కావడం, అభిమానులతో దగ్గర సంబంధం పెట్టుకోవడం వంటి లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి. అన్నాగా పిలిచే ఈ అనుబంధం ఓట్ల రూపంలో ప్రతిఫలించింది. అన్నాడీఎంకేలో విభజనలు, బలమైన నాయకత్వం లేకపోవడం కూడా టీవీకేకు కలిసి వచ్చింది. ఆ పార్టీ ఓటు బ్యాంక్‌లో పెద్ద భాగం విజయ్ వైపు మళ్లింది. అదే సమయంలో డీఎంకేపై ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత కూడా టీవీకేకు



లాభించింది. మేనిఫెస్టో విషయంలో కూడా టీవీకే ప్రత్యేకత చూపించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానానికి బదులుగా, జిల్లాల వారీగా స్థానిక సమస్యలపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. రైతులు, మత్స్యకారులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రత్యేక పరిష్కారాలు సూచించింది. అభ్యర్థుల ఎంపికలో కూడా టీవీకే వినూత్న నిర్ణయాలు తీసుకుంది. రాజకీయ నేపథ్యం లేని విద్యావంతులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలకు అవకాశాలు ఇచ్చింది. అవినీతి మచ్చలేని క్లీన్ ఇమేజ్ ఉన్న అభ్యర్థులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచారు. మొత్తానికి, ప్రజల్లో మార్పు కోరికను అర్థం చేసుకుని, సరైన సమయంలో బలమైన ప్రత్యామ్నాయంగా ముందుకు వచ్చిన టీవీకే ఈ విజయాన్ని సాధించింది. ఈ ప్రభంజనం కేవలం తమిళనాడు రాజకీయాలనే కాదు, భవిష్యత్తులో జాతీయ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశముంది.

# ఎన్నికల్లో ఎన్డీఏ విజయంపై లోకేశ్ అభినందనలు

మొదటి పేజి తరువాయి

ఇది వృద్ధి, అవకాశాలు, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగే నూతన భారతానికి శక్తివంతమైన మద్దతు అని లోకేశ్ స్పష్టం చేశారు. తమిళనాడు ఫలితం రాష్ట్ర ప్రజల మారుతున్న ఆశయాలను ప్రతిబింబిస్తూ, రాజకీయ వేదికకు కొత్త కోణాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ప్రజా జీవితంలోకి అడుగుపెడుతున్న ఈ దశలో, బాధ్యతతో, నిబద్ధతతో ప్రజల అంచనాలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తూ విజయ్ కు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. స్పందించిన చంద్రబాబు : అంతకుముందు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాంలో ఎన్డీఏ కూటమి విజయం దిశగా దూసుకెళ్తుండటంతో సీఎం చంద్రబాబు స్పందించారు. ఎన్డీఏ సాధించిన విజయం ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచుతున్న



విశ్వాసానికి ప్రతిబింబమని చంద్రబాబు తెలిపారు. 'సబ్ కా సాథ్- సబ్ కా వికాస్- సబ్ కా విశ్వాస్' స్ఫూర్తితో ప్రజల ఆశయాల సంగమంగా ఎన్డీఏ మరింత బలపడిందని ఈ ఫలితం చాటి చెబుతోందన్నారు. వికసిత భారత్ వైపు ప్రయాణం ఈ విజయంతో మరింత బలపడిందని తెలిపారు. అభివృద్ధి పట్ల ఎన్డీఏ అంచెలంచెల నిబద్ధతకు ప్రజలు ఇస్తున్న మద్దతు, విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చారిత్రాత్మక విజయం : యంగ్ ఇండియా విశ్వసనీయత, అభివృద్ధి, ప్రజలతో నిజమైన అనుబంధానికే ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఇది అన్ని రాజకీయ పార్టీలకు ఇచ్చిన స్పష్టమైన సందేశంగా పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక విజయంలో భాగస్వాములైన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఎన్డీఏ విజేతలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు, ప్రజలందరికీ చంద్రబాబు అభినందనలు తెలిపారు.

# బంగాల్ లో బీజేపీ గ్రాండ్ ఎంట్రీ- తొలిసారిగా కమలం సర్కార్- టీఎంసీ కోటను బద్దలు కొట్టిన కాషాయదళం

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా స్కూల్ సర్వీస్ కమిషన్ ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం, రేషన్ పంపిణీ లోపాలు, బొగ్గు, ఇసుక అక్రమ రవాణా ఆరోపణలు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. కొందరు మంత్రులు, కీలక నేతల ఇళ్లలో భారీ మొత్తంలో నగదు స్వాధీనం కావడం, మధ్యతరగతి, చదువుకున్న వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ వ్యతిరేకతను బీజేపీ సమర్థంగా తనవైపు తిప్పుకోవడంలో సఫలమైంది.

### సందేశ్‌ఖాలీలో మహిళలపై అకృత్యాలు సాగించిన టీఎంసీ స్థానిక నేతలు

మమతా బెనర్జీకి అండగా నిలిచే మహిళలు ఈ ఎన్నికల్లో మాత్రం దూరమయ్యారు. సందేశ్‌ఖాలీ ఘటనల్లో మహిళలపై జరిగిన దాడులు, భూకబ్జాల ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. అలాగే కోల్‌కతాలో ఆర్.జి.కర్ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలి హత్యాచార ఘటనపై ప్రభుత్వం స్పందించిన తీరు విమర్శలకు దారి తీసింది. మహిళల భద్రతలో ప్రభుత్వం విఫలమైందన్న భావన బలపడింది. 'లక్ష్మీ భండార్' వంటి పథకాలు ఉన్నప్పటికీ, ఈ అసంతృప్తి మహిళలను బీజేపీ వైపు మళ్లించింది.

### హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణతో రాజకీయంగా బీజేపీకి లాభం

రాజకీయంగా బీజేపీకి లాభించిన మరో కీలక అంశం హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ. టీఎంసీ మైనార్టీలను ప్రసన్నం చేసుకునే రాజకీయాలు చేస్తోందన్న బీజేపీ ప్రచారం గ్రామీణ స్థాయిలో బలంగా చొచ్చుకుపోయింది. పౌరసత్వ సవరణ చట్టం అమలు ముఖ్యంగా బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మతువా సమాజం, ఇతర శరణార్థుల్లో బీజేపీపై విశ్వాసాన్ని పెంచింది. నదియా, ఉత్తర 24 పరగణాలు, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పౌరసత్వం కల నెరవేరుతుందన్న ఆశ బీజేపీకి ఓటు బ్యాంక్‌గా మారింది. అదే సమయంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపింది. నకిలీ ఓట్ల తొలగింపు, పారదర్శకత పెంపు వల్ల నిజమైన ఓటర్లే పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొన్నారు. రికార్డు స్థాయిలో నమోదైన ఓటింగ్ శాతం మార్పుకు సంకేతంగా నిలిచింది.

### టీఎంసీని ఓడించే ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని భావించిన ప్రజలు

ప్రతిపక్ష పార్టీల బలహీనత కూడా బీజేపీకి కలిసి వచ్చింది. వామపక్షాలు, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయాయి. టీఎంసీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు ఈ పార్టీలకు కాకుండా నేరుగా బీజేపీకి మద్దతు ఇచ్చారు. ఫలితంగా ప్రతిపక్ష ఓటు చీలిక జరగకుండా బీజేపీకి ఏకపక్ష లాభం దక్కింది. టీఎంసీని ఓడించగల ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీనే అన్న భావన ప్రజల్లో బలపడింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం కూడా బీజేపీకి మేలు చేసింది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్న సందేశాన్ని బలంగా తీసుకెళ్లింది. ప్రధాని నరేంద్ర మోదీ పలు సభల్లో బీజేపీ పాలిత రాష్ట్రాల అభివృద్ధిని బంగాల్‌తో పోల్చుతూ చేసిన ప్రసంగాలు ఓటర్లపై ప్రభావం చూపాయి.

### గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా



### వ్యవహరించిన బీజేపీ

బంగాల్‌లో బీజేపీ నాయకత్వం ఈసారి గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. విపక్ష నేత సువేందు అధికారి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేశారు. ఒకప్పుడు టీఎంసీలో కీలక నేతగా ఉన్న ఆయన, ఆ పార్టీ బలహీనతలను బాగా అర్థం చేసుకుని వ్యూహాలు రచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ నాయకత్వం బూత్ స్థాయి వరకు పర్యవేక్షణ చేయడం పార్టీ యంత్రాంగాన్ని చురుకుగా మార్చింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారంలో పాల్గొని కేడర్‌లో ఉత్సాహాన్ని పెంచారు. మమతా బెనర్జీ లక్ష్యంగా మోదీ చేసిన భావోద్వేగ ప్రసంగాలు కాషాయ క్యాడర్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. మొత్తం మీద ప్రజా వ్యతిరేకతను అంచనా వేయడంలో టీఎంసీ విఫలమైంది. అవినీతి కుంభకోణాలు, మహిళల భద్రతపై ఆందోళనలు తృణమూల్ ఓటమికి ఒక ఎత్తైతే క్షేత్రస్థాయిలో పక్కా వ్యూహంతో అడుగులు వేయడం బీజేపీకి చరిత్రాత్మక విజయాన్ని అందించింది.

# తమిళనాట డీఎంకేకు అనూహ్య ఓటమికి కారణాలు ఏంటి?

మొదటి పేజి తరువాయి

అన్ని సర్వే సంస్థల అంచనాల్లోనూ అజేయంగా కనిపించిన ద్రావిడ అగ్రశ్రేణి పార్టీ చతికిలపడింది. ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్ వ్యూహాలు, అధికార యంత్రాంగం ఆ పార్టీని గట్టెక్కించలేకపోయాయి. అంతేకాదు, స్వయంగా సీఎం స్టాలిన్ ఓడిపోవడం ఆ పార్టీ దుస్థితికి పరకాష్ఠ. దశాబ్దాల పాటు తమిళ రాజకీయాలను శాసించిన ద్రావిడ మున్నేట్ర కజగం 2026 ఎన్నికల్లో అనూహ్య పరాజయాన్ని మూటగట్టుకుంది. సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ ఐవీఖను ప్రజలు ఎందుకు తిరస్కరించారు? దళపతి విజయ్ సృష్టించిన సునామీలో స్టాలిన్ కోట ఎందుకు కూలిపోయింది?

వారసత్వ రాజకీయాలు

పరాకాష్టకు చేరుకున్న వారసత్వ రాజకీయాలే డీఎంకే ఓటమికి అతిపెద్ద కారణంగా తెలుస్తోంది. ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్, తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌కు అనతికాలంలోనే కీలక మంత్రి పదవులు, ఆ తర్వాత ఏకంగా ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టడం సామాన్య ఓటర్లకు రుచించలేదు. పార్టీలో, ప్రభుత్వంలోనూ అంతా ఒకే కుటుంబం ఆధిపత్యం చెలాయించడంపై క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. సీనియర్ నాయకులను సైతం కాదని, ఉదయనిధికి పెద్దపీట వేయడం పార్టీ అంతర్గత క్యాడర్‌లోనూ నైరాశ్యం నింపింది. ఈ ద్రావిడ పార్టీ ఇప్పుడు పూర్తిగా ఒక కుటుంబ పార్టీగా



మారిపోయిందన్న విపక్షాల ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లింది.

అమలు కానీ హామీలు

2021లో అధికారంలోకి వచ్చే ముందు డీఎంకే ఇచ్చిన కీలక హామీలను అమలు చేయకపోవడం ప్రజలకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ముఖ్యంగా తమిళనాడును 'నీట్' పరీక్ష నుంచి మినహాయిస్తామని ఇచ్చిన హామీ ఐదేళ్లు గడిచినా నీటిమూటగానే మిగిలిపోయింది. ఇది విద్యార్థులు, యువతను తీవ్రంగా నిరాశపరిచింది. దీనికి తోడు ప్రభుత్వం పదే పదే పెంచిన విద్యుత్ ఛార్జీలు, భారీగా పెంచిన ఆస్తి పన్నులు మధ్యతరగతి వర్గాల నడ్డి విరిచాయి. నిత్యావసరాల ధరల పెరుగుదలపై నియంత్రణ లేకపోవడం వల్ల, ప్రభుత్వం ఇస్తున్న మహిళా సంక్షేమ నిధులు లాంటి పథకాలు కూడా ఈ ఆర్థిక భారం ముందు తేలిపోయాయి.

ప్రభుత్వ వ్యతిరేకత- మంత్రులపై అవినీతి ఆరోపణలు

డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా స్టాలిన్ కేబినెట్‌లోని కీలక మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలు డీఎంకే పారదర్శకతను ప్రశ్నార్థకం చేశాయి. సెంథిల్ బాలాజీ, పొన్ముడి వంటి సీనియర్ మంత్రులు అవినీతి, మనీ లాండరింగ్ కేసుల్లో చిక్కుకుని జైలు పాలు కావడం ప్రభుత్వ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసింది. అంతేకాకుండా, గత ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, సింథటిక్ డ్రగ్స్ విచ్చలవిడిగా మారాయన్న వాదనను అన్నాడీఎంకే, టీవీకే పార్టీలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాయి. డ్రగ్స్ మాఫియాకు అధికార పార్టీ నేతల అండ ఉందన్న ఆరోపణలు యువత తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన, భద్రతాపరమైన అభద్రతా భావాన్ని రేకెత్తించాయి.

టీవీకే రాక- విజయ్ ప్రభంజనం

ఎన్నికల వ్యూహాల్లో డీఎంకే పూర్తిగా విఫలమైంది. వారి ఫోకస్ అంతా సంప్రదాయ ప్రత్యర్థి అయిన అన్నాడీఎంకే పైనే ఉండిపోయింది. కానీ దళపతి విజయ్ 'తమిళగ వెట్రి కళగం' రూపంలో వస్తున్న సైలెంట్ సునామీని వారు అంచనా వేయలేకపోయారు. దశాబ్దాలుగా డీఎంకేకు కంచుకోటగా ఉన్న దళితులు, మైనార్టీలు, యువత ఈసారి ప్రత్యామ్నాయంగా బలమైన నాయకుడు కనిపించేసరికి గంపగుత్తగా విజయ్ వైపు మొగ్గుచూపారు. సాధారణంగానే ఒక కొత్త పార్టీ వచ్చినప్పుడు ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీలుస్తుంది. అధికార వ్యతిరేక ఓటు చీలకపోగా, డీఎంకే సొంత ఓటు బ్యాంకుకు భారీ గండి పడటంతో పరాజయం అనివార్యమైంది.

# సంపాదకీయం

## అనేక తలాల మమేక సృజన

తల్లావజల పతంజలి శాస్త్రి గారి సజావు వాక్యాల్లోని మెలికలు మెల్లిగా గానీ అందవు. ణఅవస్త్రవీఅష, ఎఅఎవీఅష (కథ చెప్పటం, చూపటం) అనే ఈ రెండు కథన ప్రక్రియలనూ ఏకకాలంలో నిర్వహించడమే గాక వారి వాక్యం, ఒక విశ్లేషణా స్వరాన్ని కూడా కాంతిలా తనకు చుట్టుకుని వస్తుంది కాయితం పైకి. సమీక్షాస్వరగర్భితమైన లిఖితశబ్దం వీరి వచనం. కథా వస్తువుకు తగిన భాషా సామగ్రిని నిర్మించుకున్న ఇంజనీయర్ పనితనముంటుంది వీరి సాహిత్యంలో. 'పతంజలి శాస్త్రి కథలు' పుస్తకానికి రాసిన ముందుమాటలో "కొన్ని కథల వెనక రచయిత ధుమధుమలాడే ముఖం కనిపిస్తుంది" అంటారు కె.ఎన్.వై. పతంజలి (చిన్న పతంజలి). పర్యావరణ అపహరణం, నీచ రాజకీయాలు, ఆధునిక మానవుడి నిస్సార మనస్తత్వం, జ్వాల నిద్రపోయి పొగచూరు పట్టిపోయిన మానవ సంబంధాలు... స్థూలంగా వీరి ధర్మాగ్రహ కారణాలు అనుకోవచ్చు. "వ్యంగ్యం నా శరీరంలో గుచ్చుకున్న బాణం, అది తీస్తే నా ప్రాణం పోతుంది" అన్న కీర్క్‌గార్డ్ మాట కూడా గుర్తురాక మానదు పతంజలి గారిని చదువుతుంటే. పదునైన వ్యంగ్యం వీరి వాక్యంలో దాక్కున్న బాణం. వ్యంగ్యం, ఆగ్రహం కాలక్రమేణా నిర్వేదంతో వినపడటం, నిర్వేదం మెల్లిగా తాత్త్వికతతో కూడిన సంయమన వాక్కులోకి చేరటం రచనల సహజ పరిణామక్రమం. ఇది అంచెలంచెలుగా జరుగుతుంది. సాహిత్యసృష్టికై రగిలించిన అగ్నిని నియంత్రించే కళే రచయిత క్రాఫ్ట్ 'రామేశ్వరం కాకులు' కథాసంపుటిలో 'వెన్నెల వంటి వెలుతురు గూడు', 'ఉర్వి' సౌష్టవమైన కథలుగా నిలబడుతూనే, దీర్ఘకవితలనిపించుకోగల రచనలు. 'వెన్నెలవంటి...'లో వస్తువు పురుషుని మనస్సు. రైలు ప్రయాణంలో ఎదురుసీట్లో నిద్రపోతున్న అందమైన స్త్రీతో రొమాంటిక్ ఊహలలో యథేచ్ఛగా విహరించటానికి సంకోచించని అతని మనసు, నూటఎనబై డిగ్రీల పరివర్తనం చెంది అదే స్త్రీలో మాతృదర్శనం చేసుకుందుకు ఒక్క నిమిషమే తీసుకున్న కథ అది. కానీ కథ చివర్లో "పాల సిరల వంటి మెత్తటి వేళ్ళు క్రాఫులో చొచ్చుకునిపోయిన హాయి" అని అతన్ని అనుకోనివ్వడంలో కదూ వ్యంగ్యం! స్త్రీని యువతిని చేసేదీ, తల్లిని చేసేదీ ఆమె తాలూకు ఒకే రూపవిశేషం. కానీ, తలకిందులైన ఆ దృష్టే అతని పరివర్తనానికి గుర్తు. ఈ రచయిత చేతిలో స్త్రీ పాత్రలు ఎక్కడా ఆక్షేపణలకు గురికాలేదు, ఒక్క 'గేదె మీద వాలిన పిట్ట' నవలలో 'పూర్ణ' లౌకికం, నేర్పరితనం గలది అనే ధ్వని వినిపించటం తప్ప. మూడో నాలుగో పదాలతో వీరి వాక్యం ఏర్పరచిన బొమ్మ తన భౌతికరూపవిశేషాలతో, మానసిక స్థితితో మాత్రమే కాదు, దాని భూతభవిష్య కార్యకారణాలన్నిటితోటి, జన్మాంతర జాతకంతో సహా రూపం దాల్చి వచ్చేస్తుంది ("బోనులో పొడుగ్గా నుంచుని, దురదృష్టం, నిస్పృహ కలిసి పెట్టిన సంతకం లాంటి మనిషి"). మనుషులూ, స్పర్శేంద్రియ గ్రాహ్యమైన వస్తువులే కాదు, రూపం లేని స్థల, సమయాలు, భావాలు కూడా ఒక నిర్దిష్టమైన వ్యక్తిత్వంతో పరిచయమై అలా నిలబడి పోతాయి పాఠకుల స్మృతిలో. మనసూ నోరూ పెట్టుకుని మనతో మాట్లాడుతుంటాయవి. ఎండ, వెన్నెల, అపరాహ్ణం, కరువు, మేజాబల్ల, కుర్చీ, చెఱువు, పార్కు, చెక్కబల్ల, దాని మీద ముసలాయన, ఇలా అన్నిటికీ ఒక ముఖం, ఒక జూవతీంశీఱు (మూర్తిమత్వం) ఇచ్చి మర్యాద చేస్తుంది వీరి వచనం. మరి వీరికి దేనితో పేచీ? మనిషి మూర్ఖత్వంతో, నిష్క్రియాపరత్వంతో పెద్ద పేచీ. వర్గ చైతన్యం, సామూహిక చైతన్యం, పాలకులకు, ప్రజలకు చైతన్యం అనేవి పాత నినాదాలు. చైతన్యం ఎప్పుడూ ఉంది, లేక కాదు. ప్రజల్లో అది సుప్తావస్థలో, పాలకుల్లో తామసరూపంలో ఉండటమే సమస్య. అదే వీరి కథలు మాట్లాడింది. ఖద్దరు చొక్కాల వెనక, ఖాకీ యూనిఫారంల వెనక, స్పిరిచువల్ శాలువాల వెనక ఉండిపోయిన మనిషి కొండకచో అయినా కాస్త కరగటం, స్వస్వరూప సహజమైన ఇంగితంలోకి అప్పుడప్పుడూ అయినా మేలుకోవటం అరుదయ్యేకొద్దీ వీరి కథలు పదును దేలుతుంటాయి. 'రామేశ్వరం కాకులు' కథలో 'పద్మావతి'లోని జీవుని వేదనకు ముగింపును రచించిన ఇన్‌స్పెక్టర్, ఏ రోగికి ఏ వైద్యం పనిచేస్తుందో తెలిసిన వైద్యుడు, ఆమె తోటి వారందరికీ రామేశ్వరానికి టికెట్లు కొనలేదతను. ఆమె అస్తిత్వ వేదనను వాడు చూడగలిగేలా చేసింది నిజానికి ఆమే. అతన్ని వాడి పోలీసుతనం నుంచి వొలిచి ("ఆమె చూపులు అతని ఖాకీ బట్టలను ఉల్లిపొరలా విడదీసాయి, అతని కంఠంలోని తీవ్రత వేపగాలిలో కలిసిపోయింది") మనిషిలోని కరుణను నిలబెట్టింది. ఆ కరుణే నిర్దయగా ఆమెను ఈ పనికిరాని లోకం వదిలి నడిసముద్రంలో మునగమంటుంది. అవును, ఆమెకు అప్పుడు కావలసింది అనుక్షణ ప్రాణభయాన్ని జయించగల నిర్దయే. ధైర్యమే. కాలం లాగే మనిషి చేతనకూ అవధులను ఒప్పుకోదు వీరి రచన; తుది మొదలున్న జన్మ అనే పరిమిత పరిధికి లోబడి ఉండదు మనుషుల చైతన్యం వీరి దృష్టిలో. జన్మాంతర జ్ఞానంతో యేటిలో చేప ఈదినంత సులువుగా కాలాలనీదగల జీవులు తారసపడతారు ఈ కథల్లో. 'దీపాల పల్లె బోవాలె' కథలో వృద్ధుడికి అంత్యకాలంలో వస్తూపోతూవున్న స్మృతి బాల్యకాలపుది కాదు, అసలు ఈ జన్మదే కాదు. కాలాన్ని, చైతన్యాన్ని తన అధీనంలో ఉంచుకోవడం తెలుసు 'కచ్ఛప సీత'కు, ఇంద్రియాలనే కాదు. లక్ష్మణుడి అరణ్యవాస కారణంగా విరహదుఃఖంలో పడిన ఊర్మిళను వెతుక్కుంటూ వచ్చి ఆమెకు అంతర్ముఖ విద్యను ఆచరణలో చూపి, ఆ సాధనలో ఆమెను నిలిపి నిష్క్రమించింది ఆధ్యాత్మగురువు 'సీత'. 'అతను' కథలో మనిషికి ఇతర మనుష్యులు కంప్యూటర్ తెర మీద జూఱxవశ్రీం వంటివారు. తన జీవితం, తన తత్త్వము కూడా తనకు తెరమీది బొమ్మలు మాత్రమే. ఇతను అంతర్ముఖుడు కాడు. మానవ సహజమైన స్పందించే శక్తి లోపించిన అసంబద్ధ ప్రాణి. కామ్యూ నవలా పాత్ర 'మెర్సాల్ట్' యాంత్రిక వైఖరీయే

## ప్రగతికి సృజనాత్మకతే పెట్టుబడి



ఈ ఏడాది బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 'ఆరెంజ్ ఎకానమీ' అనే పదాన్ని ప్రయోగించారు. అప్పటి నుంచి దానిపై సర్వత్రా ఆసక్తి పెరిగింది. ఆరెంజ్ ఎకానమీ అంటే సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ. సంస్కృతి, సృజనాత్మకతల మేటి సమ్మేళనం. చలనచిత్రం, సంగీతం, గేమింగ్, డిజైన్, ఫ్యాషన్, ప్రచురణ, ప్రదర్శన కళలు, డిజిటల్ కంటెంట్ వ్యవస్థ వంటి వాటన్నింటినీ కలిపి సృజనాత్మక, సాంస్కృతిక పరిశ్రమలుగా పరిగణిస్తారు. ప్రాచీన భారతీయ సాంస్కృతిక వారసత్వం, దేశదేశాల్లో ప్రవాస భారతీయుల రాణింపును ఆర్థిక, సామాజిక అవకాశంగా మలచుకోవడం ఆరెంజ్ ఎకానమీలో కీలకం. సృజనాత్మకత, సంస్కృతి, మేధోసంపత్తి ఆధారంగా జరిగే ఆర్థిక కార్యకలాపాలను నిర్వచించడానికి ఆరెంజ్ ఎకానమీ అనే పదాన్ని మొట్టమొదట 2013లో కొలంబియాలో వాడారు. ఆలోచనల ద్వారా విలువను సృష్టించడమే ఆరెంజ్ ఎకానమీ ప్రత్యేకత. లాటిన్ అమెరికా అభివృద్ధి నమూనాగా ప్రారంభమైన ఈ పదబంధం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా యువత కేంద్రంగా సాగే సుస్థిర అభివృద్ధిపై ఆసక్తి ఉన్న దేశాలను ఆకర్షిస్తోంది. ఉపాధి, వాణిజ్యం, నూతన ఆవిష్కరణలను అందించగల సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ఐరాస వాణిజ్య అభివృద్ధి సంస్థ నివేదిక పేర్కొంది. సృజనాత్మక మార్కెట్‌లో గణనీయమైన వాటాను దక్కించుకోవడానికి ఇండియా నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలు, మేధోహక్కుల సృష్టికి దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టాలి. సృజనాత్మక, సాంస్కృతిక ఉత్పత్తులకు మార్కెట్‌ను విస్తరించుకోవాలి. వికసిత భారత్ సాధనలో ఆరెంజ్ ఎకానమీ కీలక పాత్ర పోషించగలదు. ఇది ఆర్థిక వృద్ధిని సాంస్కృతిక విశ్వాసంతో, ఉపాధిని వ్యవస్థాపకతతో, అంతర్జాతీయ పోటీతత్వాన్ని నాగరికతాపరమైన సాఫ్ట్‌పవర్‌తో మిళితం చేస్తుంది.


దేశానికి ప్రయోజనాలెన్నో..!

జనాభాపరంగా యువత ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశానికి ఆరెంజ్ ఎకానమీ అమిత ప్రయోజనాలను కల్పిస్తుంది. డిజిటల్ కంటెంట్, క్రియేటర్ ఎకానమీ, చిన్న స్టూడియోల వంటి విభాగాలు తక్కువ పెట్టుబడితో, ఎక్కువ సిబ్బందితో వేగంగా అభివృద్ధి చెందుతాయి. సంప్రదాయ కార్పొరేట్ వృత్తి ఉద్యోగాలను కాకుండా, సృజనాత్మక నైపుణ్యాలను, శ్రమను జీవనోపాధిగా మార్చుకోవాలనుకునే యువతకు ఆరెంజ్ ఆర్థిక వ్యవస్థ చక్కని అవకాశాలు కల్పిస్తుంది. సంస్కృతి (సినిమా, ఆహారం, యోగా), విలువలు (ప్రజాస్వామ్యం, మానవ హక్కులు) వంటివాటితో మార్కెట్‌ను విస్తరించుకోవడమే సాఫ్ట్ పవర్. సినిమాలు, సంగీతం, గేమింగ్, డిజైన్ సేవలు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మన దేశానికి, సాంస్కృతిక ఉత్పత్తులకు ప్రాచుర్యం పెంచుతాయి. ఈ సాఫ్ట్‌పవర్ పర్యాటకం, విద్య, సేవల ఎగుమతుల వృద్ధికీ దోహదం చేస్తుంది. సృజనాత్మక పరిశ్రమలను పూర్తిగా యాంత్రీకరణ చేయడం తేలికేమీ కాదు కాబట్టి యువతకు ఉపాధి అవకాశాలకు ఢోకా ఉండదు. ఈ పరిశ్రమలు తయారీ, సేవా రంగాల వృద్ధికి అదనపు బలాన్ని ఇస్తాయి. జీడీపీ వృద్ధికి మరో ఇంజిన్‌గా పనిచేస్తాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఏవీజీసీ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్) పరిశ్రమ అభివృద్ధిలో, సృజనాత్మక విద్యలో పెట్టుబడులు పెడుతున్నట్లు పేర్కొంది. ఇది నైపుణ్య ఆధారిత ఆరెంజ్ ఎకానమీకి ఊతమిస్తుంది. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఏవీజీసీ వ్యవస్థను మెరుగు పరచడానికి, దేశవ్యాప్తంగా నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రణాళికలను వివరించింది. సంస్కృతి, వారసత్వం, టూరిజాలను పర్యాటక మంత్రిత్వ శాఖ ఒకే ఛత్రం కిందకు తీసుకొచ్చింది. వారసత్వ పునరుద్ధరణ, పర్యావరణ టూరిజం నుంచి భారత్‌లో అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశాల నిర్వహణ వరకు అనేక ప్రణాళికలు భారతీయ ఆరెంజ్ ఎకానమీకి దన్ను కాగలవు. సంస్కృతి పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది, పర్యాటకం స్థానిక హస్తకళలు, ప్రదర్శనలకు మార్కెట్‌ను పెంచుతుంది.

అందించాల్సిన సాయమిది...

భారతదేశం కేవలం ప్రపంచానికి తక్కువ ఖర్చుతో కూడిన కార్మికులను అందించే సృజనాత్మక కర్మాగారంగా మారుతుందా లేదా మేధోసంపత్తిని సృష్టించే 'క్రియేటివ్ హెడ్‌క్వార్టర్స్'గా ఎదుగుతుందా అనేది సరైన విధానాల రూపకల్పన, అమలుపైనే ఆధారపడి ఉంటుంది. మేధోహక్కులు(ఐపీఆర్) మన దగ్గర లేకపోతే కేవలం ప్రతిభను మాత్రమే ఎగుమతి చేసే ప్రమాదం ఉంది. అందుకే ప్రోత్సాహకాలు, ఫైనాన్స్, నిబంధనలు కేవలం నైపుణ్య శిక్షణకే కాకుండా ఐపీఆర్ సృష్టికి, వాణిజ్యీకరణకు ప్రాధాన్యమివ్వాలి. చిన్న సృజనాత్మక సంస్థలకు, స్టూడియోలకు తగిన రుణాలు, ఆర్థికసాయం అందకపోవడం; క్రియేటర్ల ఆదాయం, ప్లాట్‌ఫారమ్ చెల్లింపులు, రాయల్టీలపై పన్ను నిబంధనలలో స్పష్టత లేకపోవడం వంటి సమస్యలను పరిహరించాలి. వేగవంతమైన ఐపీఆర్ రిజిస్ట్రేషన్లు, తక్కువ ఖర్చులు, టెక్నాలజీ ఆధారిత ఐపీఆర్ మార్కెట్లు అవసరం. మెట్రో నగరాల వెలుపల స్టూడియోలు, పోస్ట్-ప్రొడక్షన్ వంటి మౌలిక సదుపాయాల కొరతను తీర్చాలి. బడ్జెట్ కేటాయింపులతో సరిపెట్టకుండా, ఉపాధి, ఎగుమతులుగా మార్చడానికి విధానపరమైన చర్యలు అవసరం. చిన్న గ్రాంట్లు, తక్కువ వడ్డీకి రుణాలు అందించే ఆర్థిక ఉత్పత్తులను రూపొందించాలి. వీటిని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ అందించడం ద్వారా సృజనాత్మక ఉద్యోగాలను వికేంద్రీకరించాలి. చిన్న క్రియేటర్లకు రాయితీపై కాపీరైట్, డిజైన్ రిజిస్ట్రేషన్ అందించడం అవసరం. సాంస్కృతిక దౌత్యం, పర్యాటక కార్యక్రమాల ద్వారా విదేశీ మార్కెట్లను అందుకోవడమూ ముఖ్యమే. ఇతర దేశాలతో కో-ప్రొడక్షన్ ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా భారతీయ క్రియేటర్లకు పెట్టుబడులు, పంపిణీ భాగస్వాములను అందించాలి. సృజనాత్మక శిక్షణతోపాటు వ్యాపార నైపుణ్యాలు (కాంట్రాక్టులు, మార్కెటింగ్, రాయల్టీలు) నేర్పే విద్యా కార్యక్రమాలను విస్తరించాలి. ఉద్యోగాలు, ఎగుమతులు, ఐపీఆర్ రిజిస్ట్రేషన్లను ట్రాక్ చేయడానికి జాతీయ స్థాయి డ్యాష్‌బోర్డ్‌ను నిర్మించాలి. భారతదేశం ఇప్పుడు కీలక మలుపులో ఉంది. మన ప్రతిభ, స్థానిక మార్కెట్ సిద్ధంగా ఉన్నాయి, ప్రపంచానికి సృజనాత్మక సేవల అవసరం ఉంది. ప్రస్తుత అవకాశాల్ని దీర్ఘకాలిక వృద్ధిగా మార్చడానికి ప్రభుత్వం సంస్కృతిని కేవలం సాఫ్ట్‌పవర్ వ్యూహంగా మాత్రమే కాకుండా, పారిశ్రామిక విధానంగా పరిగణించాల్సిన అవసరం ఉంది.

## క్షురకుల అస్తిత్వ ఆత్మగౌరవ పతాకం




తెలుగు సాహిత్యంలో కులవృత్తుల జీవన గాథలను అంత లోతుగా, ఆత్మీయంగా, ప్రతిఘటనతో వ్యక్తీకరించిన కృతి చాలా అరుదుగా కనిపిస్తుంది. అలాంటి అరుదైన దీర్ఘ కావ్యం 'అసిపె'. కవి వనపట్ల సుబ్బయ్య రాసిన ఈ కవితా కావ్యాన్ని చదువుతుంటే.. తమ తండ్రుల క్షవర వృత్తి గౌరవాన్ని, సమాజపు చరిత్రని గుర్తుకొస్తుంది. అలా ఒక తరం అనుభవాలను ఒకే కవిత (పెద్దకవిత)లో అక్షరీకరించారు.. సమాజంలో నాలుగు రకాల వృత్తులతో (క్షవరం, వాయిద్యం వైద్యం, మంత్రసాని) వివిధ సేవలందించిన మంగలి వారి ప్రధాన వృత్తి క్షవర వృత్తి. అందుకే క్షవర వృత్తికి మూలమైన "అసిపె" పెట్టే (మంగలిపెట్టె)తో ఈ దీర్ఘకావ్యం మొదలవుతుంది. ఈ ఒక్క ఆలోచనతోనే కవి ఈ వృత్తిని సమకాలీన పరిధిలో కాకుండా చరిత్ర గర్భంలోకి తీసుకెళ్తారు.. అసిపె పెట్టె ఒక సాధారణ పనిముట్ల పెట్టె కాదు. ఇదొక కళా ప్రపంచం. ఇదొక జీవనాధారం. ఇదొక ప్రత్యేక సంస్కృతికి ప్రతిబింబం. ఈ పెట్టెలో ఉండే కత్తి, కత్తెర, నూరురాయి మంగలివారి ఆత్మ గౌరవ ప్రతీకలు అని సగర్వంగా ప్రకటిస్తారు కవి.

### ఆ చేతులు కేవలం క్షవరం చేయవు..

కవి వనపట్ల సుబ్బయ్య ఇప్పటికి ఒకచేత క్షౌరం చేస్తూ మరో చేత కలంతో కవిత్వం రాస్తున్నాడు. "లగ్న పత్రికలు మొదలు/ పెళ్లి సవురాలు, ఎదుర్కోలు, మైలపోలు/ బాసింగాలు, నాయన మునివేళ్లపై కదిలే కళలు" కవితలోని ఈ పంక్తులు క్షవర వృత్తి సంపూర్ణ వైభవాన్ని చాటుతాయి.. ఈ పంక్తుల్లో మంగలి వృత్తి ఒక కుటుంబం, ఒక గ్రామం, ఒక సంస్కృతిని కలిపే బంధంగా కనిపిస్తుంది. మంగలి చేతులు కేవలం క్షవరం చేయవు అవి సంస్కారాలను నిర్మిస్తాయంటారు కవి. "కూసున్న నడిచినా..../ కూర్పాట్లు పట్టినా నెత్తి కాడనే అసిపె/ మా అయ్య చేతుల అసిపె ఉంటే/ అశోకుడికి మగధ సామ్రాజ్యం చేతుల్లో ఉన్నట్లే" ఈ పంక్తుల్లో కవి, తన తండ్రికి అసిపె ఎంతటి అవిభాజ్య సంబంధం ఉందో చూపిస్తారు. దానిని "అశోకుడి సామ్రాజ్యం"తో పోల్చడం ద్వారా కవి వృత్తి గౌరవాన్ని చరిత్ర పుటల్లోకి తీసుకెళ్తారు. అంతేకాదు కవి మంగలివారిని "తొలి వైద్యులు"గా గుర్తిస్తారు. క్షవర కత్తి ఒక వైద్య సాధనంలా, అతని నైపుణ్యం ప్రాణరక్షకంగా కవి అద్భుతంగా వర్ణించారు. మరో వైపు, కాలంతో వచ్చిన మార్పులను కవి విమర్శనాత్మకంగా చూస్తారు.

### ఈ వృత్తి జీవన చక్రంలో కీలకం..

"అసిపె/ చెక్కడబ్బ, కటింగ్ షాప్ /హెయిర్ స్టయిల్స్ , హేర్ డ్రస్సెస్, సెలూన్/ బ్యూటీపార్లర్, మెన్స్ వేర్/ స్పా మసాజ్, చివరికి ఎన్ని మార్పులో!" కాలానికి అనుగుణం ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ అవి మంగలి సమాజానికి ఎంతవరకు ఉపయోగపడ్డాయి అనే ప్రశ్నను కవి మన ముందుకు తీసుకొస్తారు. "పల్లెలల్ల ఇప్పుడెవరున్నరు/ ముసలోల్లకు ముసలోల్లే చేయాలి/ బతుకు దెరువుకు/ పిల్లలు పట్నాలల్ల కటింగ్ షాపులల్ల" అంటూ వారి సంప్రదాయ వృత్తి అక్కడ పరాయి వాతావరణంలో కేవలం ఉపాధిగా మారింది. ఇది కేవలం వలస కథ కాదు. ఇదొక వృత్తి క్షీణత కథ అని చెప్తూ మంగలి వృత్తి జీవన చక్రంలో ఎంత కీలకమో కవి స్పష్టంగా వివరిస్తారు. మా కత్తులు మీకిస్తం/ మీ భూములు మాకిస్తరా?/ క్షవరాలు మీరు చేయండి/ ఉద్యోగాలు మేం చేస్తం/ అధికారాలు మేమేలుతం/ నాజూకు పనే గదా.../ చెమట లేని పనే గదా... ఈ మాటల్లో కవి భూస్వామ్య అహంకారాన్ని నేరుగా సవాలు చేస్తారు. సమాజంలో ఉన్న అవమానాలను కవి తీవ్రంగా ప్రశ్నిస్తారు. అలాగే మంగలి వృత్తిపై సమాజంలో ప్రసరిస్తున్న అవమానకరమైన సామెతల వెనుక ఉన్న చిన్నచూపు భావజాలాన్ని బయటపెడతారు.

### మనిషి గౌరవానికి సంబంధించిన పాఠం!

అద్దపు వాళ్లు పటాలు వేసి కులపురాణాన్ని చెప్పే సంప్రదాయం మంగలి సమాజ చరిత్రను, ఆచారాలను, గుర్తింపును జీవంగా నిలబెట్టే ప్రక్రియగా కవి వివరిస్తాడు. ఈ ఆచారం ద్వారా వారి సంస్కృతి, కళ, విశ్వాసం కలిసి ఉన్నాయని చూపిస్తాడు. అదే సమయంలో సమాజంలో ఉన్న వివక్ష, రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం, ప్రాథమిక వసతుల లోపం వంటి సమస్యలను కవి ప్రశ్నిస్తాడు. ఎన్నికల హామీలతో మాత్రమే వారిని ఆకర్షించడం నిజమైన అభివృద్ధి కాదని చెబుతాడు. మొత్తానికి "అసిపె" కావ్యం కేవలం సంప్రదాయాన్ని చెప్పడం కాదు, మరిచిపోయిన వృత్తులకు గౌరవం ఇవ్వాలని, సమానత్వం మరియు ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని పిలుపునిస్తారు. ఇది కేవలం మంగలి సమాజానికే కాదు, ప్రతి వృత్తి, ప్రతి మనిషి గౌరవానికి సంబంధించిన సామాజిక పాఠం. క్షవర వృత్తి గౌరవ గాథ నిలిచి ఉండే వరకు... వనపట్ల సుబ్బయ్య రాసిన "అసిపె" ఈ కావ్యం నిలిచే ఉంటుంది.

## దిక్కులేని డిక్లరేషన్.. రైతన్న పరేషాన్!



తెలంగాణ ఉద్యమం మొదలయిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాల మీద. కాకతీయుల కాలం నుండి హైదరాబాద్ రాష్ట్రం వరకు గొలుసుకట్టు చెరువులు, పలు ప్రాజెక్టులతో సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణ వ్యవసాయరంగం ఆంధ్రప్రదేశ్ అవతరణతో తిరోగమనం వైపు పయనించింది. అటు గోదావరి, ఇటు కృష్ణా నదులు ప్రవహిస్తున్నా ఎత్తైన ప్రాంతానికి సాగునీరు తరలించడం సాధ్యం కాదంటూ సమైక్య పాలకులు మభ్యపెట్టి తెలంగాణ వ్యవసాయరంగాన్ని క్రమంగా సంక్షోభంలోకి నెట్టారు. దీంతో సాగునీటి కోసం తెలంగాణ రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తెలంగాణలో దాదాపు 26 లక్షల నుంచి 30 లక్షల మంది రైతులు బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసేవారంటే నాటి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇంతచేసినా కరెంటు కోతలు, పంట చేతికి వచ్చిన తర్వాత మద్దతుధర దక్కకపోవడం వంటి సమస్యలతో రైతులు అప్పులపాలయ్యారు. 1995 నుంచి 2013 వరకు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) రికార్డుల ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో 36,358 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వీరిలో తెలంగాణకు చెందిన వారు దాదాపు 22,000 (60 శాతం) మంది ఉన్నారు. ఇంకా రికార్డుల్లోకి ఎక్కని వారు చాలా ఎక్కువమంది ఉండొచ్చని అంచనా. సమైక్య పాలకుల పాపానికి ఒక్క పాలమూరు జిల్లా నుంచే దాదాపు 14 లక్షల మంది ఉపాధి కోసం వలస వెళ్లే వారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. తెలంగాణవార్తలు తెలంగాణ ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వివక్ష మీద సంపూర్ణ అవగాహన ఉన్న కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి, దేశంలోని అనేక రాజకీయ పార్టీల మద్దతును సాధించి, కుట్రలను ఛేదించి, కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. స్వరాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి అయ్యారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయరంగమే ప్రాధాన్యత అంశంగా పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడానికి శ్రీకారం చుట్టారు. గోదావరి మీద కాళేశ్వరం ప్రాజెక్టును కేవలం మూడున్నరేండ్లలో పూర్తి చేశారు. కృష్ణా నది మీద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టి 90 శాతం పనులతోపాటు, ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. దశాబ్దాల వివక్షతో ఆత్మవిశ్వాసం దెబ్బతిన్న రైతుల్లో ధైర్యాన్ని నింపడానికి ఎకరాకు ఏడాదికి రూ.10 వేల నగదుసాయం అందించే రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. 11 విడతలలో దాదాపు 70 లక్షల మంది రైతుల ఖాతాలలో రూ.72,815 కోట్లు జమచేశారు. వ్యవసాయాన్ని నమ్ముకుని ప్రపంచానికి అన్నం పెట్టే రైతు ఏ కారణంతో మరణించినా ఆ కుటుంబం రోడ్డున పడకూడదని, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి, మరణించిన రైతు కుటుంబానికి 10 రోజుల లోపు రూ.5 లక్షల సాయం అందించేలా రైతుబీమా పథకం ప్రవేశపెట్టారు. ఫలితంగా 1,11,320 రైతు కుటుంబాలకు రూ.5,566 కోట్ల సాయం అందింది. వ్యవసాయరంగానికి సాగునీరు అందించడమే కాకుండా ఏడాదికి రూ.10,500 కోట్ల సబ్సిడీని భరించి 24 గంటల ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలుచేశారు. పం డిన పంటలను వంద శాతం కొనుగోలు చేశారు. సమైక్యరాష్ట్రంలో అప్పుల బారిన పడిన రైతులను ఆదుకునేందుకు కేసీఆర్ హయాంలో 58.29 లక్షల మంది రైతులకు రూ. 29,144.61 కోట్లు రుణమాఫీ చేశారు. ప్రపంచాన్ని గడగడ వణికించిన కరోనా విపత్తులోనూ రైతుబంధు పథకం కింద సాయం అందించడమే కాకుండా, ఏడు వేల పైచిలుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల కల్లాల వద్దకే వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 2014-15లో రూ.1,12,162గా ఉన్న తెలంగాణ తలసరి ఆదాయం 2022 23 వరకు రూ.3,17,115కు పెరిగింది. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో కేసీఆర్ తీసుకున్న చర్యలతోనే ఇది సాధ్యమైంది. 2014లో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగువిస్తీర్ణం 2022-23 నాటికి 2.38 కోట్ల ఎకరాలకు పెరిగింది. 2014-15లో 68 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న ధాన్యం ఉత్పత్తి, 2022 23 నాటికి దాదాపు 3 కోట్ల టన్నులకు చేరింది. ఇవి కాకుండా అందుబాటులో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం, 5 వేలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించడం, 2601 రైతు వేదికల నిర్మాణం, 39.01 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యాన్ని, 73.82 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం వంటి అనేక చర్యలు చేపట్టారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా పథకాలను ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో) 2018లో ప్రపంచంలోని 20 అత్యున్నత పథకాల్లో వినూత్నమైనవిగా గుర్తించి ప్రశంసలు కురిపించింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన 700 పైచిలుకు పథకాల నుంచి ఎంపికైన 20 పథకాలలో కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా ఉండడం విశేషం. కేసీఆర్ పాలనలో రైతులు, వ్యవసాయరంగ అభ్యున్నతి కోసం తీసుకున్న చర్యలు, ప్రవేశపెట్టిన పథకాల మీద పక్కా ప్లాన్ ప్రకారం బురదజల్లారు. రైతుబంధు భూస్వాములకు ఇస్తున్నారని, ఏడాదికి మూడు పంటలు పండిస్తుంటే, రెండు పంటలకే రైతుబంధు ఎలా ఇస్తారని, మూడో పంటకు ఎందుకు ఇవ్వరని, చనిపోయిన తర్వాత ఇచ్చే ముష్టి రూ.5 లక్షల రైతుబీమా ఎందుకు అని అవాకులు చెవాకులు పేలారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ 2023 శాసనసభ ఎన్నికల్లో గెలుపుకోసం 2022 మే 6న వరంగల్‌లో రైతు సంఘర్షణ సభ పేరుతో సభ నిర్వహించి రైతు డిక్లరేషన్ ప్రకటించింది. రాహుల్‌గాంధీ హాజరై డిక్లరేషన్ విడుదల చేయడం గమనార్హం. దీనిని 2023 కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2023 డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని, రూ.లక్ష రుణం ఉన్నవారు రూ.లక్ష బ్యాంకులో చెల్లించి, రూ.2 లక్షలు రుణం తీసుకోవాలని రెచ్చగొట్టారు. రైతుబంధు కింద ఎకరాకు ఏడాదికి రూ.10 వేలు కాదని, రూ.15 వేలు ఇస్తామని, కౌలు రైతులకు కూడా పథకం వర్తింపచేస్తామని నమ్మబలికారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీతో ఆశపెట్టారు. అన్ని పంటలను మద్దతు ధరలకు కొనుగోలు చేస్తామని, ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని,

# జీఎంసీ పిజిఆర్ఎస్ కు 48 అర్జీలు.





గుంటూరు,**ఆంధ్రజననాడు,మే 04 :** ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు త్వరితగతిన స్పందించాలని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రతి గురువారం పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. కేవలం కాగితాల మీద లేదా ఆన్‌లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.పిజిఆర్ఎస్ ద్వారా 48 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 15, ఇంజినీరింగ్ విభాగం 18, రెవెన్యూ విభాగం 13, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో, అదనపు కమిషనర్ (ఇంచార్జి) జి.సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరం

# అత్యంత నాణ్యతగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం,**ఆంధ్రజననాడు,మే 04 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, ఆనంద్, డిపిఓ నాగరాజునాయుడు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 405 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరం అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల అధికారులు గడువులోపు అర్జీలను పరిష్కరించడం చేయాలన్నారు. ప్రతిరోజు అర్జీలను మానిటర్ చేయాలని, గడువు తీరకముందే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చేయాలని ఆదేశించారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, పెండింగ్ ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ అర్జీలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసయాదవ్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సినీ హీరో నుంచి సీఎం వరకు..

తమిళనాడు ప్రజలు తాజా ఎన్నికల్లో సంచలన తీర్పు ఇచ్చి వారసత్వ రాజకీయా లను తిరస్కరించారు. అందుకే దేశ వ్యాప్తంగా 4 రాష్ట్రాల్లో, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికలు జరిగితే అందులో తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిలిచాయి. దళపతి విజయ్ సినీ రంగంలో ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటుడు. తాను రాజ కీయాల్లోకి ప్రవేశించి రాజకీయ పార్టీని పెట్టి కేవలం రెండేళ్లలో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీ చేసి అధి కారంలోకి వచ్చి దక్షిణ భారత రాజకీయాల్లో కొత్త మార్పుకు నాంది పలికారు.

తమిళనాడులో గతంలో ఎంతో మంది రాజకీయం గా అరగేంట్రం చేయడానికి ప్రయత్నించినా వారికి ఆశించినంతగా ప్రజల మద్దతు లభించలేదు. కానీ విజయ్ తన పార్టీ స్థాపించిన కేవలం రెండేళ్లలో అధి కారాన్ని చేపట్టి దక్షిణ భారతదేశ రాజకీయాలను ఒకేసారి తనవైపుకు తిప్పుకున్నారు.

పార్టీ స్థాపించిన రెండేళ్లలోనే..

దేశంలో జాతీయ పార్టీలు, వారసత్వ రాజకీయాల మధ్య విజయ్ 2024 ఫిబ్రవరిలో తన పార్టీని స్థాపించారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేక పోయినా సామాజిక సేవా కార్యక్రమాలు, సందేశాత్మక సినిమాల ద్వారా ప్రజల్లో విశ్వాసం సంపాదించారు. ఫ్యాన్ ఫాలోయింగ్‌తో ప్రజాసేవను విస్తరించి, తక్కువ సమయంలోనే పెద్ద ఎత్తున మద్దతు పొందారు. దక్షిణ భారతదేశంలో ఎన్టీఆర్ తర్వాత విజయ్ మాత్రమే ఇంత తొందరగా సినీ ఫేమ్ నుంచి రాజకీయాలలో ఎదిగారు. అంతే స్థాయిలో ప్రజల సంపూర్ణ మద్దతును కూడగట్టడంలో సఫలం చెందారు. అయితే తన పార్టీ టీవీకే తమిళగ వెట్రి కళగం స్థాపించిన 2024 ఫిబ్రవరి 2న పార్టీ విధి విధానాలను తెలిపిన నాడే ఆయన జెండా ఎజెండాను వివరించారు. జాతీయ పార్టీలతో కలిసి పని చేసేది లేదని ఒంటరిగానే బరిలో ఉంటామని ప్రకటించి, "ప్రజల కోసం, ప్రజలతో, ప్రజల్లో ఒకరిగా" ప్రజాస్వామ్య, లౌకికవాద విధానాలతో తమిళనాడు అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు. అవినీతి రహితం ధ్యేయంగా పారదర్శక పాలన ప్రధాన ఎజెండా అని వివరించారు.

'ఉచితం' హామీలతో..

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది విజయ్ ప్రజల్లో భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మరింత దగ్గరయ్యారు. ఓ దశలో ఆయనను రాజకీయంగా ఎదుర్కోవడానికి అనేక కుట్రలు చేశారు. ఐటీ దాడులు చేయించడం, విజయ్ పాల్గొన్న బహిరంగ సభలో తొక్కిసలాట జరిగితే దానిని రాజకీయ విమర్శలు చేస్తూ కుట్ర చేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆయన ఆస్పత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఇక ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయ్ పెద్దగా ఉచిత పథకాలు ప్రకటించలేదు.

# పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి


### భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా రథోత్సవం నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 04 :** ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి



అసౌకర్యం లేకుండా పకడ్బందీగా రథోత్సవం నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో



పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీ నుంచి మే 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను సజావుగా నిర్వహించాలన్నారు. ఈనెల 5వ తేదీన నిర్వహించే సూర్యప్రభ వాహనోత్సవం, 6వ తేదీన నిర్వహించే మడుగుతేరు (రథోత్సవం) మరియు ఆ మరుసటి రోజు తదితర కార్యక్రమాల సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమైన రథోత్సవం సందర్భంగా భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని, రథోత్సవం మరుసటి రోజు కూడా ఎటువంటి సమస్యలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన చోట బ్యారీకేడ్ల ఏర్పాటు, క్యూలైన్లలో నిలుచున్న వారికి త్రాగునీటి సరఫరా చేయడం, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం, శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ వారి సూచనలతో ఎంట్రీలకు పలు ఎగ్జిట్ లను ఏర్పాటు చేయాలని, అవసరమైన రోప్ పార్టీలను, బందోబస్తును పకడ్బందీగా పోలీస్ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ ఎం ఆర్టీసీ వారు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. గుంతకల్లు ఆర్డీఓ ముందుగా వెళ్లి సూర్య ప్రభ వాహనోత్సవం, రథోత్సవం ఏర్పాట్లను రెండు రోజులపాటు పరిశీలించి అన్ని ఏర్పాట్లను సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. దేవాదాయ శాఖ, ఏపీఎస్పీడీసీఎల్, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్ ఎం ఆర్టీసీ సమన్వయంతో పనిచేసి లోటుపాట్లు లేకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి, పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి రమేష్ బాబు, ఉరవకొండ తహసీల్దార్, ఎంపిడిఓ రవి, సిఐ మహానంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీజెఎఫ్ తిరుపతి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎంపిక

### జిల్లా అధ్యక్షునిగా అరవ జయపాల్, ప్రధాన కార్యదర్శిగా నత్తం హరిబాబు :

### 24 మందితో జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు :

### ప్రకటించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు



తిరుపతి, **ఆంధ్రజననాడు,మే 04 :** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరమ్ (ఏపీజెఎఫ్) తిరుపతి జిల్లా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ మీటింగ్ హాల్ లో జరిగిన ఫోరం సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా అరవ జయపాల్, ప్రధాన కార్యదర్శిగా నత్తం హరిబాబు లను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా, కమిటీ సమన్వయకర్తగా పీటర్ ప్రసాద్ ను నియమించారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ప్రసాద్, ట్రెజరర్ గా బి. శ్రీనివాస ప్రసాద్, సెక్రెటరీగా గళ్ళా మహేష్ లను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా జి. దామోదరం, సోమశేఖర్, జి. రాజేష్, భాస్కర్, ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ లుగా వెంకటేష్, శ్రీనివాసులు, వెంకయ్య, వి. అశోక్ సాయి, హరి బాబు లను ప్రకటించారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా బి. ప్రకాష్, వెంకటాద్రి, కుశాల్, హరిబాబు, జి. చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మీడియా అందిపుచ్చుకోవాలన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్లు, ఇంటి స్థలాలు ఇప్పించడానికి, గృహ నిర్మాణం కోసం కృషి సాగిస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ఫోరమ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా, జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం నూతన కమిటీ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎక్కడ అవసరమైనా జర్నలిస్టులకు అండగా నిలుస్తామని వెల్లడించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా సమాజ అభివృద్ధి కోసం తమ వంతు సేవ చేయాలన్నారు. అవసరమైతే మరింత మందికి కమిటీలో చోటు కల్పిస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్స్ లలో చదివి జిల్లా స్థాయిలో

# టాపర్లుగా నిలిచినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు

### టాపర్లుగా నిలిచిన విద్యార్థులు మిగిలిన వారికి స్ఫూర్తిగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 04 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం 10వ తరగతి పరీక్షల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి సన్మాన కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో చదివి జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఎప్పుడూ అవకాశం రాలేదని, కానీ మీరు సాధించిన విజయం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు.









జిల్లాలో సుమారు 50 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ సంస్థల్లో చదువుతుంటే, మిగిలిన వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. సాధారణంగా ప్రైవేట్ స్కూల్ టాపర్ల గురించే చర్చ జరుగుతుందని, కానీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో దాదాపు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రైవేట్ వాటి కంటే ఇవి ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కొన్ని స్కూళ్లలో ఇంకా వసతులు మెరుగుపరచాల్సి ఉన్నప్పటికీ, టీచర్ల కృషి మరియు విద్యార్థుల పట్టుదల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. కేవలం ఇంజనీరింగ్, డాక్టర్, ఐఏఎస్ చదువులే కాకుండా.. కవిత్వం, హ్యుమానిటీస్, టెక్నికల్ కోర్సులు వంటి మీకు నచ్చిన రంగాల్లో రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. చదువుతో పాటు సమాజం పట్ల, కుటుంబం పట్ల బాధ్యతగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మీ గ్రామాల్లో, మీ మండలాల్లో మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుని ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలకు రావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవమున్న టీచర్లు ఉన్నారని, మరింత మంది విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా ఎన్రోల్మెంట్ పెంచుకోగలగాలని, దానివల్ల పాఠశాలలను మరింత అభివృద్ధి చేయవచ్చన్నారు. విద్యార్థులు ఎవరు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇందుకు కృషి చేయాలని, పిల్లలందరూ కూడా అందరి పిల్లలకు తెలిపాలన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ అందించి శాలువా కప్పి సన్మానించారు. విద్యార్థులకు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఈఓ ప్రసాద్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### విద్యార్థినికి 5 వేల ఆర్థిక సాయం అందజేత :

తదనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సి విభాగంలో జిల్లా స్థాయిలో టాపర్ గా నిలిచిన తాడిపత్రి ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని లాస్యకు కేశేపల్లికి చెందిన సోషల్ టీచర్ బి.నాగేంద్ర 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించగా, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతిని విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎల్లన్న, చిన్న పెద్దన్న, రవిరాజు, ఓబులేసు నాగేష్, రామాంజనేయులు, ఓబులపతి పాల్గొన్నారు.

## గిరిజన గురుకులాల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



పుట్టపర్తి :సత్యసాయి జిల్లాలోని 5 ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో (APTWR Schools) 2026-27 విద్యా సంవత్సరానికి గానూ 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె. మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.కదిరి (బాలురు & బాలికలు), పెనుకొండ, గోరంట్ల, మరియు తనకల్లు గిరిజన గురుకులాల్లో మొత్తం 725 ఖాళీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన ఎస్టీ (గు) విద్యార్థులు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలి.ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్‌లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి.దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ 20.05.2026.మరిన్ని వివరాల కోసం స్థానిక గిరిజన గురుకుల పాఠశాలల కార్యాలయాల్లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల విజయోత్సవం

### ఘనంగా మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి ప్రోత్సాహం, ఆదర్శం





గోరంట్ల :శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గోరంట్ల పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ హాల్‌లో గోరంట్ల మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పదవ తరగతి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి, విద్యార్థులను శాలువాలు, పూలమాలలు, మెమొంటోలు, నగదు ప్రోత్సాహకాలతో సత్కరించారు.మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై, విద్యార్థులకు ప్రేరణనిచ్చే విధంగా దిశానిర్దేశం చేశారు. అనంతరం మండల వ్యాప్తంగా ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులను ఒకే వేదికపై సన్మానించడం విశేష ఆకర్షణగా నిలిచింది.ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యంగా తీసుకుని, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి ముందుగా మండల వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం విశేషం. ఆమె చేసిన ఈ ప్రోత్సాహం ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడం గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని గౌరవించడం ద్వారా మరింత ఉత్సాహం కలిగించాలని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని స్థానికులు కొనియాడుతున్నారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, విద్యకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్న నిమ్మల విద్యాధరణి చర్యలు మండల వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ సందర్భంగా నిమ్మల విద్యాధరణి మాట్లాడుతూ, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యారంగ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

## ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి న్యాయం చేస్తాం...

### వికలాంగుల వద్దకు వెళ్లి ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి తక్షణమే బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 85,పిటీషన్లు..జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ స్వయంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ గారు శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదులను పరిశీలించి చట్ట పరిధిలో న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.



ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విచ్చేసిన వికలాంగులు తమ సమస్యలను తెలియజేయడానికి వచ్చిన విషయం గమనించిన జిల్లా ఎస్పీ స్వయంగా వారి వద్దకు వెళ్లి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. వారి ఇబ్బందులను తెలుసుకుని, వెంటనే పరిష్కార దిశగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు, మహిళలు వంటి సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా పరిశీలించి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో కుటుంబ కలహాలు , భూ సమస్యలు, సైబర్ మోసాలు , వంటి వాటికి సంబంధించి 85,ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత సురాన , సిఐలు బొజ్జప్ప,లక్ష్మీ కాంత్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు..

## రాష్ట్ర మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిసిన

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మల అంబరీష్





పెనుకొండలోని : క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ ను మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప తనయుడు, ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నిమ్మల అంబరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు నిమ్మల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ హంపయ్య, సీనియర్ తెదేపా నాయకులు కమలవాండ్లపల్లి శ్రీనివాసులు రాయల్, గోరంట్ల మండల టిడిపి నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# జర్నలిస్టులపై దాడులు ఆపాలి...!

**కలం మీద దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి**

**గర్జించిన జర్నలిస్టులు, ప్రజా, దళిత సంఘం నేతలు**

**మనం జర్నలిస్ట్ దళిత లక్ష్మీనారాయణపై దాడి ఘటనపై ఉవ్వెత్తున ఎగిసిన ఆగ్రహం**

**అట్రాసిటీ కేసు నమోదు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం హెచ్చరిక**

**జర్నలిస్టుల భద్రతకు హామీ ఇవ్వాలని డిమాండ్**

**అట్రాసిటీ కేసు నమోదు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం హెచ్చరిక**

**ఆర్డీవోకు జర్నలిస్టులు, ప్రజా దళిత సంఘం నేతలు వినతిపత్రం**

పెనుకొండ :ప్రజాస్వామ్యానికి నాల్గవ స్థంభంగా భావించే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రజల్లో ఆగ్రహం ఉవ్వెత్తున ఎగసిపడుతోంది. ఈ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణం లో పెనుకొండ నియోజకవర్గ జర్నలిస్టులు ప్రజా సంఘాలు, దళిత సంఘాలు,బహుజన చైతన్య వేదిక నాయకులతో కలసి సోమవారం నిరసన గళాలతో మార్మోగింది. పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవ హారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన భారీ నిరసన ర్యాలీ ఆర్డిఓ కార్యాలయం వరకు సాగింది. జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, బహుజన చైతన్య వేదిక నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని "జర్నలిస్టులపై దాడులు ఆపాలి", శ్రీ గీతం కాలేజ్ కరస్పాండెంట్ మనీషాను అరెస్ట్ చేయాలి, మనం జర్నలిస్ట్ కు రక్షణ కల్పించాలి, అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూడ నిజం రాసే కలం మీద దాడి అంటే ప్రజాస్వామ్యాన్ని కూల్చివేయడమేనని తీవ్రంగా విమర్శించారు.





జర్నలిస్టులపై దాడులు కేవలం వ్యక్తులపై దాడులు కావని, అది ప్రజల గొంతును నొక్కివేయడమేనని పేర్కొన్నారు. అనంతపురంలో శ్రీ గీతం యాజమాన్యం "మనం" జర్నలిస్టు లక్ష్మీనారాయణ ఇంటికి గుండాలతో వెళ్లి అతనిపై దాడి చేయడం, మనిషా నాయర్ కు కాళ్ళు మొక్కించుకోవడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు





గురిచేయడం దారుణమని మండిపడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సంబంధిత వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "జర్నలిస్టు అంటే సమాజానికి అద్దండ ఆ అద్దాన్ని పగలగొట్టే ప్రయత్నం సహించం" అంటూ నాయకులు హెచ్చరించారు. దోషులను వెంటనే అరెస్ట్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ఆనంద్ కుమార్ కి వినతి పత్రం సమర్పించి తమ డిమాండ్లను ముఖ్యమంత్రి, హోంమంత్రి దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ మనం రిపోర్టర్లు బాబావలి, బోయ శ్రీనివాసులు, ఆదినారాయణ రాయల్, కురుబ క్రిష్టప్ప, వెటర్న్ జర్నలిస్ట్ రామకృష్ణ, ఈనాడు నరేష్, సాక్షి గోవిందు,ప్రజాశక్తి ప్రకాష్ గౌడ్, వార్త పోతులయ్య, ఆంధ్రప్రభ నారాయణరెడ్డి, మూర్తి, కాకతీయ క్రిస్టఫర్ , సోమందేపల్లి వార్త మహేష్, సోమందేపల్లి సీమ వార్త వాసు , సోమందేపల్లి అనంత భూమి సాయి ప్రసాద్,వాసు, ప్రజా సమాచారం సీనా, లీగల్ పాయింట్ మధు రెడ్డి, హెచ్ఎంటీవీ ఉదయభాను, 10టీవీ కిరణ్ స్వామి, బిగ్ టీవీ బాబా, రాజ్ న్యూస్ హరికృష్ణ, 99 బాషా, సేనా టీవీ కడపల్లి శ్రీనివాసులు, మాస్ టీవీ నందిని పట్టణ దళిత సంఘాల నాయకులు టి.రామాంజనేయులు, ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎన్. మూర్తి, ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు, ఎక్స్ డివిఎంసి సభ్యులు కోనాపురం పెద్దన్న, ఎంఆర్పిఎస్ రాయలసీమ కన్వీనర్ మరియు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు శివరామకృష్ణ (హైకోర్టు అడ్వకేట్), రవికుమార్, పవన్ కుమార్, ఆంద్రూస్, కొల్లప్ప తదితరులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు..

# టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సీట్లు కేటాయింపు**

**దేవస్థాన పాలక మండళ్లలో సభ్యులుగా అవకాశం**

**త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు**

**విద్యతోనే కురుబలు శాసించే స్థాయికి...మంత్రి సవిత**

**కుప్పం కోడెళ్ల రాయస్వామి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి సవిత**

**ఆలయంలో ప్రత్యేక పూజలు**





కుప్పం/చిత్తూరు : టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం లభిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు దేవస్థాన బోర్డు సభ్యులగానూ కురుబలకు అవకాశమివ్వనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం కేంద్రంలో జరుగుతున్న కోడెళ్ల రాయస్వామి ఉత్సవంలో మంత్రి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కోడెళ్ల రాయస్వామి ఉత్సవంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. గతేడాది జరిగిన ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేసి, ఆలయ అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయల కల్పించారన్నారు. కురుబల తరఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ప్రాధాన్యం...

టీడీపీ ఆవిర్భావం నుంచి కురుబలకు రాజకీయ ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. 2014 సాధారణ ఎన్నికల్లోనూ కురుబలకు రెండు ఎంపీలు, ఒక ఎమ్మెల్యేగా సీట్లు ఇచ్చి



గెలిపించుకున్నారన్నారు. కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అవకాశమిచ్చి ప్రోత్సాహిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కురుబల అధికంగా ఉన్నచోట్ల టీడీపీ తరఫున ఎన్నికల బరిలో దింపనున్నట్లు తెలిపారు. పలు దేవస్థాన బోర్డుల్లోనూ కురుబలకు సభ్యులుగా అవకాశమివ్వనున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇలా అన్నింటా కురుబలకు టీడీపీ ప్రోత్సాహంతో రాజకీయ ప్రాధాన్యం లభిస్తోందన్నారు. గుడికట్ల పూజారులకు త్వరలోనే గౌరవ వేతనాలు అందించనున్నామన్నారు. గుడి కట్ల దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

### విద్యతోనే శాసించే స్థాయికి...

విద్యతోనే అన్ని రంగాల్లోనూ ముందంజ వేయొచ్చునని, శాసించే స్థాయికి చేరుకోవొచ్చునని మంత్రి సవిత తెలిపారు. కురబలు తమ బిడ్డలకు ఉన్నత విద్య చదివించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థల్లో ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. పేదలు, బీసీల విద్య కోసం అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యలో కురుబల రాణించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట ఎమ్మెల్సీ శ్రీకాంత్, కురబ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున. ఇతర కురుబ సామాజిక ప్రతినిధులు, వర్గీయులు అదిక సంఖ్యలో ఉన్నారు.

# నిజాన్ని పత్రికల్లో రాయుడం నేరమా.?

**పత్రికా స్వేచ్ఛని హరించిన మనీషా నాయర్ ను కఠినంగా శిక్షించాలి.**

**మీడియాకు ఎల్లవేళలా మా మద్దతు ఉంటుంది.**

**బహుజన చైతన్య వేదిక, న్యాయవాది హైకోర్టు శివరామకృష్ణ.**




పెనుకొండ : శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ మండల కేంద్రంలో మనం పత్రిక విలేఖరి లక్ష్మీనారాయణపై శ్రీ గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీషా నాయర్ దాడికి నిరసనగా పెనుగొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మీడియా ప్రతినిధులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి బహుజన చైతన్య వేదిక మద్దతు తెలియజేసి రాజ్యాంగ నిర్మిత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీగా మానహారం నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగినది అనంతరం మీడియా ప్రతినిధులతో కలిసి మనం పత్రిక విలేఖరి లక్ష్మీనారాయణ పై దాడి చేసిన శ్రీ గీతం కరస్పాండెంట్ మనీషా నాయర్ పై కేసు నమోదు చేసి వీలైనంత తొందరగా విచారణ చేపట్టాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పెనుగొండ ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాల వల్ల ,ప్రభుత్వ వ్యవస్థల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అవినీతిని ఇతర అనేక



సమస్యలు సమాజానికి తెలియజేస్తూ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న మీడియాపై దాడి చేయడం అనేదిహేయమైన చర్యని ఒకవేళ తప్పుడు వార్తలు ప్రచురిస్తే సంబంధిత రిపోర్టర్ పైన గాని మీడియా సంస్థ పై కానీ చట్టం ద్వారా చర్యలు తీసుకునే విధంగా ముందుకెళ్లాలి తప్ప ఈ రకంగా ఇంటిపై దాడి చేసి కుటుంబ సభ్యులు పిల్లలు ఉన్నారని ఇంకితజ్ఞానం కూడా మర్చిపోయి కాళ్లపట్టించుకోవడమనేది హేయమైన చర్యని ఈ చర్యను బహుజన చైతన్య వేదిక తీవ్రంగా కన్నిస్తోంది ఈ చర్యకు పాల్పడిన మనిషా నాయర్ క్రిమినల్ కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగినది భవిష్యత్తులో మీడియా ప్రతినిధులపై ఎటువంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పత్రికా ప్రతినిధులు మరియు బహుజన చైతన్య వేదిక నాయకులు, దండోరా మాల మహా నాయకులు పాల్గొనడం జరిగినది.

## ఊహించని విధంగా పడిపోతున్న బంగారం, వెండి ధరలు వారం రోజుల్లోనే భారీ తగ్గుదల!



మీరు ఆభరణాలు కొనాలని లేదా వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ తగ్గుదలను ఒక మంచి అవకాశంగా భావించవచ్చు. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరల్లో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో చెప్పలేమని, అందుకే మార్కెట్‌ను నిశితంగా గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గత కొన్నాళ్లుగా సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న పసిడి, వెండి ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. ఆకాశమే హద్దుగా పెరుగుతూ వచ్చిన ధరలు అనూహ్యంగా తగ్గడంతో కొనుగోలుదారులు, ముఖ్యంగా మహిళలు ఊపిరి పీల్చుకుంటున్నారు. గత వారం రోజుల్లో మార్కెట్‌లో చోటుచేసుకున్న ఈ భారీ మార్పుల వివరాలు ఇప్పుడు చూద్దాం. వెండి ధరలో భారీ క్షీణత వెండి ధరలో వచ్చిన మార్పు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ) గణాంకాల ప్రకారం: కేవలం ఐదు రోజుల క్రితం (ఏప్రిల్ 20న) కిలో వెండి ధర రూ. 2,54,000 మార్కును దాటింది. అయితే, తాజాగా ఈ ధర ఏకంగా రూ. 2,44,321 కి పడిపోయింది. అంటే వారం తిరగకముందే కిలో వెండిపై సుమారు రూ. 9,679 మేర ధర తగ్గింది. బంగారం ధర ఎంత తగ్గింది వెండి బాటలోనే బంగారం కూడా పయనిస్తోంది. పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్న వేళ ఈ తగ్గుదల కొనుగోలుదారులకు కొంత ఊరటనిస్తోంది. ఏప్రిల్ 20న 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,000 వద్ద ఉండగా.. ప్రస్తుతం అది రూ. 1,52,700 కి చేరుకుంది. అంటే తులం బంగారంపై సుమారు రూ. 1,300 వరకు ధర తగ్గింది. ధరలు తగ్గడానికి కారణాలేంటి మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు ఇవే: డాలర్ బలం: అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలం పెరగడం వల్ల విలువైన లోహాల ధరలపై ప్రభావం పడింది. ధరలు గరిష్ట స్థాయికి చేరడంతో పెట్టుబడిదారులు లాభాలను స్వీకరించడం (ౄవశ్రీశ్రీఱఅస్త్ర) ప్రారంభించారు. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు కొంత మేర సద్దుమణగడం కూడా ధరలు తగ్గడానికి ఒక కారణం. కొనుగోలుకు ఇది సరైన సమయమేనా మీరు ఆభరణాలు కొనాలని లేదా వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ తగ్గుదలను ఒక మంచి అవకాశంగా భావించవచ్చు. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరల్లో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో చెప్పలేమని, అందుకే మార్కెట్‌ను నిశితంగా గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## కేవలం వడ్డీతోనే రూ.18 లక్షల ఆదాయం కోటీశ్వరులను చేసే పథకం ఇది!



ప్రస్తుతం పిపిఎఫ్ పై ప్రభుత్వం ఏడాదికి 7.1% వడ్డీని అందిస్తోంది. ఈ పథకం అతిపెద్ద ప్రత్యేకత ఏమిటంటే, ఇందులో వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ తర్వాత పొందే మొత్తం రెండూ కూడా పూర్తిగా పన్ను రహితం మీ. భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన పోస్ట్ ఆఫీస్ నిర్వహించే పొదుపు పథకాలు కేవలం భద్రతకే కాదు. లాభసాటి రిటర్నులకు కూడా పేరుగాంచాయి. అందులోనూ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (ూూఖీ) పథకం అందించే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. దీర్ఘకాలిక పెట్టుబడి ద్వారా భారీ నిధిని సమకూర్చుకోవాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశం. ఈ పథకం ద్వారా కేవలం వడ్డీ రూపంలోనే రూ.18 లక్షలకు పైగా ఎలా సంపాదించవచ్చో ఇప్పుడు చూద్దాం.

**ఆకర్షణీయమైన వడ్డీ రేటు -- పన్ను మినహాయింపు** ప్రస్తుతం పిపిఎఫ్ పై ప్రభుత్వం ఏడాదికి 7.1% వడ్డీని అందిస్తోంది. ఈ పథకం అతిపెద్ద ప్రత్యేకత ఏమిటంటే, ఇందులో వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ తర్వాత పొందే మొత్తం రెండూ కూడా పూర్తిగా పన్ను రహితం (ఋఇ ఖీఱవవ). మీ రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం ఇది ఒక సురక్షితమైన మార్గం. దీని మెచ్యూరిటీ కాలం 15 ఏళ్లు. అవసరమైతే మెచ్యూరిటీ తర్వాత మరో 5 ఏళ్ల చొప్పున దీనిని పొడిగించుకోవచ్చు.

**ఇది కూడా చదవండి:** శాంతించిన బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..!

**పెట్టుబడి పరిమితులు:** కనీస పెట్టుబడి: ఏడాదికి కేవలం రూ.500 తో కూడా ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. గరిష్ట పెట్టుబడి: ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు పొదుపు చేయవచ్చు. ఎవరు తెరవవచ్చు: భారతీయ పౌరులు ఎవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. మైనర్ల తరపున వారి తల్లిదండ్రులు ఖాతాను నిర్వహించవచ్చు. (గమనిక: ఇందులో జాయింట్ అకౌంట్ సౌకర్యం లేదు).

మీరు పెట్టే పెట్టుబడిపై ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల వరకు మినహాయింపు లభిస్తుంది.

దీనిపై వచ్చే వడ్డీకి పన్ను ఉండదు.

మెచ్యూరిటీ తర్వాత వచ్చే మొత్తంపై కూడా పన్ను ఉండదు.

కేవలం వడ్డీతోనే ?18 లక్షల ఆదాయం ఎలా

మీరు ప్రతి సంవత్సరం గరిష్ట పరిమితి అయిన రూ.1,50,000ను పీపీఎఫ్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారని అనుకుందాం:

15 ఏళ్లలో మీ పెట్టుబడి: రూ.22,50,000.

7.1% వడ్డీతో వచ్చే మొత్తం: రూ.18,18,209.

మెచ్యూరిటీ తర్వాత మొత్తం ఫండ్: రూ.40,68,209.

అంటే, మీరు దాచిన డబ్బు కాకుండా కేవలం ప్రభుత్వం ఇచ్చే వడ్డీయే రూ.18 లక్షలకు పైగా ఉంటుంది.

కోటీశ్వరులు అయ్యే అవకాశం మీరు 15 ఏళ్ల తర్వాత మీ ఖాతాను మరో రెండు సార్లు (ఐదేళ్ల చొప్పున) పొడిగించారనుకోండి 20 ఏళ్ల తర్వాత: మీ ఫండ్ విలువ సుమారు రూ.66.58 లక్షలకు చేరుతుంది. 25 ఏళ్ల తర్వాత: మీరు మొత్తం రూ.37.50 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే.. వడ్డీ రూపంలోనే రూ.65.58 లక్షలు వస్తుంది. ఫలితంగా మీ చేతికి అందే మొత్తం రూ.1.03 కోట్లు దాటుతుంది. తక్కువ రిస్క్ తో, ప్రభుత్వ గ్యారెంటీతో కోటి రూపాయల నిధిని నిర్మించుకోవాలనుకునే వారికి పోస్ట్ ఆఫీస్ పిపిఎఫ్ పథకం ఒక అద్భుతమైన ఎంపిక

## ఏసీ, కూలర్ లేకుండానే ఇల్లంతా చల్ల.. చల్లగా..! పేదోడికి ఇక కరెంటు బిల్లుతో పన్లేదు..



వేసవిలో ఏసీలు, కూలర్లు లేకపోయినా మన ఇంటిని, ఒంటిని ఎలా చల్లగా ఉంచుకోవాలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు వివరించారు. ఒట్టివేళ్ల చాపల ద్వారా నాచురల్ కూలింగ్ పొందడం, సరైన పద్ధతిలో మంచినీరు తాగి వడదెబ్బ నుంచి ఎలా తప్పించుకోవాలో ఇలా చూడండి. ఈ వేసవిలో ఎండలు భయంకరంగా ఉంటాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఎండ వేడి నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి ఏసీలు, కూలర్లు లేని వారు కూడా తక్కువ ఖర్చుతో ఇంటిని చల్లబరుచుకునే అద్భుతమైన మార్గాలను డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు వివరించారు. మంతెన చెప్పిన దాని ప్రకారం, మన ఇంటిని న్యాచురల్‌గా కూల్ చేయడానికి 'ఒట్టివేళ్ల చాపలు' ప్రాణవాయువు లాంటివి. వీటి ప్రత్యేకత ఏంటంటే.. ఒట్టివేళ్లు తమ బరువు కంటే 2-3 రెట్లు ఎక్కువ నీటిని పీల్చుకుంటాయి. కిటికీలకు లేదా గుమ్మాలకు ఈ చాపలు కట్టి, వాటిని నీటితో తడపాలి. వీటి ద్వారా వచ్చే గాలి బయటి ఉష్ణోగ్రత కంటే ఇంటి లోపల 4-5 డిగ్రీల వరకు తగ్గిస్తుంది.ఏసీల వల్ల వచ్చే కృత్రిమ గాలి కంటే, ఒట్టివేళ్ల నుంచి వచ్చే ఔషధ గుణాలు కలిగిన గాలి మన ఒంటికి ఎంతో మంచిది. ఒక చిన్న చిట్కా ఏమిటంటే, నీటి కుండకు కూడా ఒట్టివేళ్ల చాప ముక్కలను చుడితే, నీరు మరింత చల్లగా ఉంటుంది. అలాగే ఆటోలు, వాహనాలపైన వీటిని వేయడం వల్ల ఎండ వేడి నేరుగా వాహనం లోపలికి రాకుండా ఉంటుంది.

**ఒంటిని చల్లబరిచే అసలైన మార్గం..**

చాలామంది వేడి చేసినప్పుడు ఐస్ వాటర్ లేదా చల్లటి కూల్ డ్రింక్స్ తాగుతారు. మనం తాగే చల్లటి నీరు శరీర ఉష్ణోగ్రతకు(98.4 ఖీ) సమానంగా వేడెక్కితే తప్ప రక్తంలోకి వెళ్లదు. అందుకే బాడీని లోపల నుంచి చల్లబరచడానికి.. మంచినీరే అసలైన మందు: రోజుకు కనీసం 4 నుంచి 5 లీటర్ల నీరు తాగాలి. మనం ఎంత చెమట రూపంలో నీటిని కోల్పోతామో, అంతే మొత్తంలో తిరిగి భర్తీ చేయాలి. హైడ్రేషన్ ముఖ్యం: వడదెబ్బ తగులుతోంది అంటే బాడీలో నీరు తక్కువైందని అర్థం. ఆహారం తినడానికి పావుగంట ముందు నీరు తాగితే, అది వెంటనే రక్తంలో కలిసి బాడీని హైడ్రేట్ చేస్తుంది. ఇంటికి ఒట్టివేళ్ల చాపలు, ఒంటికి సరిపడా మంచినీరు..

# 20 ఏళ్ల అప్పు 10 ఏళ్లలోనే క్లోజ్ రూ.30 లక్షలు ఆదా చేసే అద్భుతమైన ట్రిక్!



ఎశీఎవ ాశీుఅ: మీరు బ్యాంకు నుంచి గానీ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల నుంచి గానీ హోమ్‌లోన్ తీసుకుని ఏళ్ల తరబడి ఈఎంఐలు కడుతూ ఇబ్బందులు పడుతున్నారా..? మీ హోమ్ లోన్‌ను 20 ఏళ్ల అప్పు కేవలం10 ఏళ్లలోనే క్లోజ్ చేసే మార్గాలు ఉన్నాయి. అంతేకాదు.. ఏకంగా రూ.30 లక్షలు ఆదా చేసే అద్భుతమైన ట్రిక్స్ గురించి తెలుసుకుందాం. సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి జీవిత కల. కానీ, ఆ కల కోసం తీసుకునే హోమ్ లోన్ సుమారు 20 నుండి 25 ఏళ్ల పాటు మనల్ని రుణగ్రస్తులుగా మారుస్తుంది. మనం తీసుకున్న అసలు మొత్తం కంటే వడ్డీ రూపంలోనే బ్యాంకుకు రెండింతలు చెల్లించాల్సి వస్తుంది. అయితే, సరైన ఆర్థిక ప్రణాళికతో ఈ వడ్డీ భారాన్ని భారీగా తగ్గించుకోవచ్చు. వడ్డీ మాయాజాలం: ఫ్రంట్-లోడింగ్ అంటే ఏమిటి హోమ్ లోన్ తీసుకున్న మొదటి 5 నుండి 7 సంవత్సరాలు అత్యంత కీలకమైనవి. దీనిని 'ఫ్రంట్-లోడింగ్' అంటారు. అంటే, మీరు కట్టే ప్రతి ఈఎంఐ (జువీ×)లో ఎక్కువ భాగం వడ్డీకే పోతుంది, అసలు మాత్రం చాలా తక్కువగా తగ్గుతుంది. ఉదాహరణకు మీరు రూ.50,000 ఈఎంఐ కడుతుంటే అందులో దాదాపు రూ.40,000 వడ్డీకే వెళ్తుంది. దీనివల్ల లోన్ కాలపరిమితి ముగిసేసరికి మీరు తీసుకున్న అప్పు కంటే చాలా ఎక్కువ మొత్తాన్ని బ్యాంకుకు సమర్పించుకుంటారు. మీ లోన్ కాలాన్ని సగానికి తగ్గించడానికి ఉన్న అత్యంత ప్రభావవంతమైన మార్గం వార్షిక టాప్-అప్. ప్రతి ఏటా మీ జీతం పెరిగినప్పుడు, మీ ఈఎంఐ మొత్తాన్ని కూడా 5% నుండి 10% పెంచుకుంటూ పోవాలి. ఉదాహరణకు: మీరు 9% వడ్డీతో రూ.50 లక్షల లోన్‌ను 20 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే మీరు చెల్లించాల్సిన మొత్తం వడ్డీ సుమారు రూ.58 లక్షలు అవుతుంది. సింపుల్ ట్రిక్: అదే ఈఎంఐని ప్రతి సంవత్సరం కేవలం 10% పెంచుకుంటూ వెళ్తే, అదే లోన్‌ను కేవలం 10 సంవత్సరాల్లోనే పూర్తి చేయవచ్చు. దీనివల్ల మీకు సుమారు రూ.30 లక్షల వడ్డీ ఆదా అవుతుంది. మొదటి 5 ఏళ్లలోనే అదనపు చెల్లింపులు లోన్ తీసుకున్న తొలి ఐదేళ్లలో చేసే అదనపు చెల్లింపులుఅసలు మొత్తాన్ని వేగంగా తగ్గిస్తాయి. అసలు తగ్గితే, దానిపై పడే వడ్డీ కూడా గణనీయంగా తగ్గుతుంది. సంవత్సరానికి కనీసం ఒక అదనపు ఈఎంఐని చెల్లించడం వల్ల కూడా మీ లోన్ భారం త్వరగా తగ్గుతుంది. ఇలా ఆదా చేసిన లక్షలాది రూపాయలను మీ పిల్లల చదువులకో లేదా మీ రిటైర్మెంట్ కోసమో ఉపయోగించుకోవచ్చు. 20 ఏళ్ల పాటు అప్పుల ఊబిలో ఉండటం కంటే, ప్రారంభంలో కొంచెం అదనంగా కష్టపడి ఈఎంఐని పెంచుకోవడం ద్వారా త్వరగా ఆర్థిక స్వేచ్ఛను పొందవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# అప్పు ఇస్తున్నారా అయితే ఎవరికి ఇవ్వాలో, ఎవరికి ఇవ్వొద్దో తెలుసుకోండి!







అప్పు ఇచ్చేటప్పుడు ఆర్థిక నష్టాలు రాకుండా ఉండాలంటే సరైన వ్యక్తిని ఎంపిక చేసుకోవడం ముఖ్యం. స్థిరమైన ఆదాయం, మంచి చెల్లింపు చరిత్ర ఉన్నవారికి మాత్రమే అప్పు ఇవ్వండి. రాతపూర్వక ఒప్పందం తప్పనిసరి. స్థిరమైన ఆదాయం లేనివారు, పాత అప్పులు చెల్లించనివారు లేదా ఆర్థికంగా స్పష్టత లేనివారికి అప్పు ఇవ్వకూడదు. వ్యక్తిగతంగా లేదా వ్యాపార అవసరాల కోసం అప్పు ఇవ్వడం సాధారణమైన విషయమే అయినప్పటికీ, సరైన వ్యక్తిని ఎంపిక చేయకపోతే అది ఆర్థిక నష్టాలకు దారి తీసే ప్రమాదం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం అప్పు ఇవ్వడానికి ముందు కొన్ని కీలక అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలి. వ్యక్తిగతంగా లేదా వ్యాపార అవసరాల కోసం అప్పు ఇవ్వడం సాధారణమైన విషయమే అయినప్పటికీ, సరైన వ్యక్తిని ఎంపిక చేయకపోతే అది ఆర్థిక నష్టాలకు దారి తీసే ప్రమాదం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం అప్పు ఇవ్వడానికి ముందు కొన్ని కీలక అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలి. మొదటగా ఆదాయం స్థిరంగా ఉన్న వ్యక్తులకు అప్పు ఇవ్వడం సురక్షితం. క్రమం తప్పకుండా జీతం లేదా వ్యాపార ఆదాయం వచ్చే వారు అప్పును తిరిగి చెల్లించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే గతంలో తీసుకున్న అప్పులను సమయానికి చెల్లించిన ట్రాక్ రికార్డ్ ఉన్నవారిని నమ్మవచ్చు. ఆర్థిక క్రమశిక్షణ ఉన్న వ్యక్తులు అప్పు విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తారని నిపుణులు చెబుతున్నారు. మొదటగా ఆదాయం స్థిరంగా ఉన్న వ్యక్తులకు అప్పు ఇవ్వడం సురక్షితం. క్రమం తప్పకుండా జీతం లేదా వ్యాపార ఆదాయం వచ్చే వారు అప్పును తిరిగి చెల్లించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే గతంలో తీసుకున్న అప్పులను సమయానికి చెల్లించిన ట్రాక్ రికార్డ్ ఉన్నవారిని నమ్మవచ్చు. ఆర్థిక క్రమశిక్షణ ఉన్న వ్యక్తులు అప్పు విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తారని నిపుణులు చెబుతున్నారు. అలాగే అప్పు తీసుకునే వ్యక్తి ఎందుకు డబ్బు అవసరం పడుతోందో కూడా తెలుసుకోవడం ముఖ్యం. వైద్య అత్యవసర పరిస్థితులు, విద్య లేదా వ్యాపార విస్తరణ వంటి అవసరాల కోసం తీసుకునే అప్పులు సాధారణంగా సమంజసమైనవిగా భావిస్తారు. ఈ సందర్భాల్లో రాతపూర్వక ఒప్పందం చేసుకోవడం, తిరిగి చెల్లింపు గడువు స్పష్టంగా నిర్ణయించుకోవడం మంచిది. అలాగే అప్పు తీసుకునే వ్యక్తి ఎందుకు డబ్బు అవసరం పడుతోందో కూడా తెలుసుకోవడం ముఖ్యం. వైద్య అత్యవసర పరిస్థితులు, విద్య లేదా వ్యాపార విస్తరణ వంటి అవసరాల కోసం తీసుకునే అప్పులు సాధారణంగా సమంజసమైనవిగా భావిస్తారు. ఈ సందర్భాల్లో రాతపూర్వక ఒప్పందం చేసుకోవడం, తిరిగి చెల్లింపు గడువు స్పష్టంగా నిర్ణయించుకోవడం మంచిది. ఇక అప్పు ఇవ్వకూడని వ్యక్తుల విషయానికి వస్తే, స్థిరమైన ఆదాయం లేని వారు లేదా అప్పులు తీసుకుని తిరిగి చెల్లించని చరిత్ర ఉన్నవారిని దూరంగా ఉంచడం ఉత్తమం. అలాగే, తరచూ డబ్బు కోసం అడిగే అలవాటు ఉన్నవారు, తమ ఆర్థిక పరిస్థితి గురించి స్పష్టత ఇవ్వని వారు కూడా ప్రమాదకరంగా మారవచ్చు. భావోద్వేగాలకు లోనై తీసుకునే నిర్ణయాలు తర్వాత సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. ఇక అప్పు ఇవ్వకూడని వ్యక్తుల విషయానికి వస్తే, స్థిరమైన ఆదాయం లేని వారు లేదా అప్పులు తీసుకుని తిరిగి చెల్లించని చరిత్ర ఉన్నవారిని దూరంగా ఉంచడం ఉత్తమం. అలాగే, తరచూ డబ్బు కోసం అడిగే అలవాటు ఉన్నవారు, తమ ఆర్థిక పరిస్థితి గురించి స్పష్టత ఇవ్వని వారు కూడా ప్రమాదకరంగా మారవచ్చు. భావోద్వేగాలకు లోనై తీసుకునే నిర్ణయాలు తర్వాత సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. నిపుణులు సూచించిన మరో ముఖ్య అంశం ఏమిటంటే, సన్నిహితులు లేదా బంధువులకైనా పెద్ద మొత్తంలో డబ్బు ఇవ్వేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైతే అప్పును భాగాలుగా ఇవ్వడం లేదా పూర్తిగా ఇవ్వకుండా కొంత మాత్రమే సహాయం చేయడం మంచిదని చెబుతున్నారు. నిపుణులు సూచించిన మరో ముఖ్య అంశం ఏమిటంటే, సన్నిహితులు లేదా బంధువులకైనా పెద్ద మొత్తంలో డబ్బు ఇవ్వేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైతే అప్పును భాగాలుగా ఇవ్వడం లేదా పూర్తిగా ఇవ్వకుండా కొంత మాత్రమే సహాయం చేయడం మంచిదని చెబుతున్నారు.

# జియో ప్లాన్‌తో మూడు నెలల వ్యాలిడిటీ బెనిఫిట్స్ ఇవే..!












అపరిమిత కాలింగ్, 1,000 ామీా సేవలతో పాటు, ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ముఖ్యంగా, ఈ ప్లాన్‌తో జియో తన వినియోగదారులకు జియో టీవీ మరియు జియో క్లౌడ్ రెండింటికీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను అందిస్తోంది. జియో తన వినియోగదారుల కోసం అనేక కొత్త రీఛార్జ్ ప్లాన్‌లను తీసుకువస్తోంది. ఈసారి అపరిమిత కాలింగ్ వ్యాలిడిటీని అందించే చవకైన ప్లాన్‌ను కోరుకునే వారి కోసం, కంపెనీ రూ. 448కే ఒక ప్రత్యేక 'వాయిస్-ఓన్లీ' ప్లాన్‌ను అందిస్తోంది. జీఱశీ ాశ్రీుఅ: జియో తన వినియోగదారుల కోసం అనేక కొత్త రీఛార్జ్ ప్లాన్‌లను తీసుకువస్తోంది. ఈసారి అపరిమిత కాలింగ్ వ్యాలిడిటీని అందించే చవకైన ప్లాన్‌ను కోరుకునే వారి కోసం, కంపెనీ రూ. 448కే ఒక ప్రత్యేక 'వాయిస్-ఓన్లీ' ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ ఇంటర్నెట్ కంటే వాయిస్ కాలింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చేవారి కోసం. వారు వ్యాలిడిటీతో అపరిమిత కాలింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఈ దీర్ఘకాలిక ప్లాన్ వారికి ముఖ్యమైనది. ఈ ప్లాన్ ఇంటర్నెట్ కంటే వాయిస్ కాలింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చేవారి కోసం. వారు వ్యాలిడిటీతో అపరిమిత కాలింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఈ దీర్ఘకాలిక ప్లాన్ వారికి ముఖ్యమైనది. ఈ జియో ప్లాన్ జియో అధికారిక వెబ్‌సైట్, జియో యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. అక్కడ మీకు ఈ ప్లాన్ వ్యాలిడిటీ, దాని అన్ని ప్రయోజనాల గురించి పూర్తి సమాచారం లభిస్తుంది. ఈ జియో ప్లాన్ జియో అధికారిక వెబ్‌సైట్, జియో యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. అక్కడ మీకు ఈ ప్లాన్ వ్యాలిడిటీ, దాని అన్ని ప్రయోజనాల గురించి పూర్తి సమాచారం లభిస్తుంది. ఈ ప్లాన్ దీర్ఘకాలికమైనది ప్రయోజనకరంగా ఉంటుంది. జియో ఈ వాయిస్ ఓన్లీ ప్లాన్‌లో, కాలింగ్ సౌకర్యాలతో పాటు, మీకు 1,000 ఉచిత ామీాలు లభిస్తాయి. ఈ ప్లాన్ దీర్ఘకాలికమైనది ప్రయోజనకరంగా ఉంటుంది. జియో ఈ ప్లాన్‌తో 84 రోజుల పూర్తి వ్యాలిడిటీని అందిస్తుంది. ఈ ప్లాన్ కింద, మీరు ఏ నెట్‌వర్క్‌కు కాల్ చేస్తున్నా సరే, కంపెనీ అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది. అయితే, ఈ ప్లాన్‌లో డేటా ప్రయోజనం లేదు. జియో ఈ ప్లాన్‌తో 84 రోజుల పూర్తి వ్యాలిడిటీని అందిస్తుంది. ఈ ప్లాన్ కింద, మీరు ఏ నెట్‌వర్క్‌కు కాల్ చేస్తున్నా సరే, కంపెనీ అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది. అయితే, ఈ ప్లాన్‌లో డేటా ప్రయోజనం లేదు. అపరిమిత కాలింగ్, 1,000 ామీా సేవలతో పాటు, ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ముఖ్యంగా, ఈ ప్లాన్‌తో జియో తన వినియోగదారులకు జియో టీవీ మరియు జియో క్లౌడ్ రెండింటికీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను అందిస్తోంది. అపరిమిత కాలింగ్, 1,000 ామీా సేవలతో పాటు, ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ముఖ్యంగా, ఈ ప్లాన్‌తో జియో తన వినియోగదారులకు జియో టీవీ మరియు జియో క్లౌడ్ రెండింటికీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను అందిస్తోంది.

## ఇకపై 'గర్ల్‌ఫ్రెండ్స్'కు నో ఎంట్రీ..

# ప్లేయర్లకు దిమ్మతిరిగే షాకిచ్చిన బీసీసీఐ..!



ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ ఐపీఎల్ ఇప్పుడు మైదానంలో ఆట కంటే వెలుపల జరుగుతున్న పరిణామాలతో వార్తల్లో నిలుస్తోంది. టీమ్ హోటళ్లలో క్రికెటర్లతో పాటు వారి గర్ల్‌ఫ్రెండ్స్ బస చేయడంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. క్రమశిక్షణ, వృత్తిపరమైన ప్రవర్తనను కాపాడేందుకు త్వరలోనే సరికొత్త, కఠినమైన నిబంధనలను అమలు చేసేందుకు బోర్డు రంగం సిద్ధం చేస్తోంది.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రస్తుత సీజన్‌లో కొందరు అగ్రశ్రేణి క్రికెటర్లు తమ గర్ల్‌ఫ్రెండ్స్‌తో కలిసి టీమ్ హోటళ్లలో ఉండటం, మ్యాచ్ సంబంధిత కార్యకలాపాల్లో వారు తరచూ కనిపించడం చర్చనీయాంశమైంది. దీనిపై బీసీసీఐ అధికారులు స్పందిస్తూ, ఆటగాళ్ల ప్రైవసీని గౌరవిస్తామని, అయితే ఆట నైతికతను, భద్రతను పణంగా పెట్టలేమని స్పష్టం చేశారు. ఐపీఎల్ ఫ్రాంచైజీల నిర్వహణలో ఉన్నప్పటికీ, బోర్డు నిబంధనలే అంతిమమని వారు గుర్తు చేస్తున్నారు.

గర్ల్‌ఫ్రెండ్స్ బసపై ఆంక్షలు ఎందుకు?

తాజా సమాచారం ప్రకారం, బోర్డు తదుపరి సమావేశంలో ఈ విషయంపై అధికారిక చర్చ జరగనుంది. బీసీసీఐ అధికారి ఒకరు దీనిపై స్పందిస్తూ.. "మేం అంతర్గతంగా ఈ అంశాన్ని చర్చిస్తున్నాం. ఆటగాళ్ల భార్యలు లేదా కుటుంబ సభ్యులు హోటల్‌లో ఉండటం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదు. కానీ, గర్ల్‌ఫ్రెండ్స్ విషయంలో మేం మరింత కఠినంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం క్రమశిక్షణకు సంబంధించినది మాత్రమే కాదు, ఇతర భద్రతా కారణాలు కూడా ఉన్నాయి" అని పేర్కొన్నారు.

యాంటీ కరప్షన్ యూనిట్ అభ్యంతరాలు..

బీసీసీఐ ఆందోళన చెందుతున్న మరో ముఖ్యమైన అంశం 'యాంటీ కరప్షన్' (అవినీతి నిరోధక) నిబంధనలు. హోటల్ గదుల్లో అనధికారిక వ్యక్తులు ఉండటం వల్ల ఆటగాళ్లకు సంబంధించిన కీలక సమాచారం బయటకు వెళ్లే అవకాశం ఉందని బోర్డు భయపడుతోంది.

సీక్రెట్ సమాచారం:

జట్టు వ్యూహాలు, ప్లేయింగ్ ఎలెవన్ లేదా ఆటగాళ్ల ఫిట్‌నెస్ సమాచారం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే పార్టనర్స్ ద్వారా తెలియకుండానే లీక్ అయ్యే ప్రమాదం ఉంది.

ప్రొఫెషనల్ కల్చర్:

ఐపీఎల్ ఒక ప్రొఫెషనల్ లీగ్ అని, ఆటగాళ్లు తమ ఏకాగ్రతను కేవలం క్రికెట్‌పైనే ఉంచాలని బోర్డు భావిస్తోంది.

టీమ్ ఇండియా తరహా నిబంధనలు..

భారత జాతీయ జట్టు విదేశీ పర్యటనలకు వెళ్ళినప్పుడు కఠినమైన రూల్స్ అమల్లో ఉంటాయి. నిర్ణీత కాలపరిమితి తర్వాతే కుటుంబ సభ్యులను అనుమతిస్తారు. ఇప్పుడు అదే తరహా నిబంధనలను ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా వర్తింపజేయాలని బోర్డు చూస్తోంది. గతంలో ఐపీఎల్ ప్రారంభమైన కొత్తలో ఇటువంటి నిబంధనలు ఉండేవి కావు, కానీ గర్ల్‌ఫ్రెండ్స్ సంస్కృతి పెరగడంతో ఇప్పుడు 'అధికారికంగా ప్రకటించిన గర్ల్‌ఫ్రెండ్స్' జాబితాను కోరే దిశగా బోర్డు అడుగులు వేస్తోంది.

ఫ్రాంచైజీలకు సవాలుగా మారిన పర్యవేక్షణ..

ఐపీఎల్‌లో 10 వేర్వేరు ఫ్రాంచైజీలు ఉండటం వల్ల, అందరికీ ఒకే రకమైన నిబంధనలను అమలు చేయడం బోర్డుకు కొంత కష్టంగా మారింది. కొన్ని ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్లకు ఎక్కువ స్వేచ్ఛను ఇస్తుండగా, మరికొన్ని బోర్డు ఆదేశాలను పాటిస్తున్నాయి. ఈ గందరగోళానికి తెరదించడానికి, 2026 సీజన్ ముగిసేలోపు లేదా వచ్చే సీజన్ నాటికి ఒక సమగ్రమైన గైడ్‌లైన్స్‌ను విడుదల చేయాలని బీసీసీఐ యోచిస్తోంది. మైదానంలో సిక్సర్లు, ఫోర్లతో అలరించే క్రికెటర్లు, వెలుపల కూడా అంతే బాధ్యతాయుతంగా ఉండాలని బీసీసీఐ కోరుకుంటోంది. ఒకవేళ బోర్డు ఈ కఠిన నిబంధనలను ఖరారు చేస్తే, భవిష్యత్తులో ఆటగాళ్లు తమ వ్యక్తిగత జీవితా, వృత్తిని మరింత జాగ్రత్తగా బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. క్రికెట్ అభిమానులు కూడా ఆట పారదర్శకత కోసం బోర్డు తీసుకునే ఇటువంటి నిర్ణయాలను స్వాగతిస్తున్నారు.

## పంజాబ్ కొంపముంచిన ఐదు తప్పులు..

# గుజరాత్ చేతిలో ఓటమికి కారణం వీళ్లే

**గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఓటమికి కారణమైన ఆ ఐదుగురు ప్లేయర్లు వీరే. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చేసిన తప్పిదాలు పంజాబ్ కొంపముంచాయి. వరుస విజయాలతో ఊపుమీదున్న పంజాబ్ జట్టుకు ఇది వరుసగా రెండో ఓటమి.**




ఐపీఎల్ 2026లో టేబుల్ టాపర్‌గా దూసుకుపోతున్న పంజాబ్ కింగ్స్ జోరుకు గుజరాత్ టైటాన్స్ బ్రేక్ వేసింది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో పంజాబ్ 4 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. వరుస విజయాలతో ఊపుమీదున్న పంజాబ్ జట్టుకు ఇది వరుసగా రెండో ఓటమి. కేవలం 164 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోవడంలో పంజాబ్ విఫలమైంది. అయితే ఈ ఓటమికి ఆటగాళ్ల వ్యక్తిగత ప్రదర్శనతో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తీసుకున్న కొన్ని నిర్ణయాలే ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కొంపముంచిన ఆ ఐదుగురు ప్లేయర్ల గురించి తెలుసుకుందాం.

1. ప్రియాన్ష్ ఆర్య

యంగ్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్యపై పంజాబ్ జట్టు చాలా ఆశలు పెట్టుకుంది. అతను ఇచ్చే అద్భుతమైన, వేగవంతమైన ఆరంభం జట్టుకు ఎంతో కీలకం. అయితే ఈ మ్యాచ్‌లో పిచ్ పరిస్థితులను అంచనా వేయకుండా రిస్క్ షాట్ ఆడి కేవలం 2 బంతుల్లో 2 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. జట్టును కష్టాల్లో నెట్టి తొందరగా అవుట్ అవ్వడం పంజాబ్ వైఫల్యానికి పునాది వేసింది.

2. కూపర్ కోనోలి & నెహాల్ వధేరా

ఆస్ట్రేలియా బ్యాటర్ కూపర్ కోనోలి ఒక్క బంతే ఎదుర్కొని డకౌట్ అవ్వగా, మరో కీలక బ్యాటర్ నెహాల్ వధేరా ఘోరంగా విఫలమయ్యాడు. వధేరా క్రీజులో ఉన్నంతసేపు అసలు బంతిని సరిగ్గా కనెక్ట్ చేయలేకపోయాడు. 6 బంతులు ఆడి ఒక్క పరుగు కూడా చేయకుండా అవుట్ అయ్యాడు. మధ్య ఓవర్లలో వీరిద్దరూ కనీసం కొన్ని పరుగులు చేసి ఉన్నా పంజాబ్ స్కోరు 180 దాటేది.

3. శ్రేయస్ అయ్యర్

ఈ ఓటమికి అతిపెద్ద బాధ్యుడు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అని చెప్పక తప్పదు. తొలుత బ్యాటింగ్‌లో 21 బంతులు ఆడి కేవలం 19 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ (90.48) దారుణంగా ఉండటంతో జట్టు స్కోరు వేగం తగ్గింది. ఇక కెప్టెన్సీ విషయానికి వస్తే, ఐపీఎల్ టాప్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్‌తో కేవలం ఒకే ఒక్క ఓవర్ వేయించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. చాహల్‌కు మిగిలిన ఓవర్లు ఇవ్వకుండా, ఆఖరి ఓవర్లో మార్కస్ స్టోయినిస్‌ను బౌలింగ్‌కు దించి భారీ మూల్యం చెల్లించుకున్నాడు.

4. ప్రభ్‌సిమ్రాన్ సింగ్

గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ఈ మ్యాచ్‌లో మాత్రం తడబడ్డాడు. 14 బంతుల్లో కేవలం 15 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఓపెనర్‌గా వచ్చి పవర్ ప్లేలో వేగంగా పరుగులు రాబట్టడంలో అతను విఫలం కావడం జట్టుపై ఒత్తిడి పెంచింది. అతని తక్కువ స్ట్రైక్ రేట్ కూడా పంజాబ్ తక్కువ స్కోరుకే పరిమితం కావడానికి ఒక కారణం.

5. బౌలింగ్ విభజనలో లోపాలు

ఆఖరి ఓవర్లో గుజరాత్‌కు పరుగులు అవసరమైనప్పుడు, అనుభవజ్ఞుడైన అర్ష్‌దీప్ సింగ్ వంటి స్పెషలిస్ట్ బౌలర్లను కాదని, స్టోయినిస్‌కు బంతిని ఇవ్వడం పెద్ద పొరపాటు. చాహల్ వంటి వికెట్ టేకింగ్ బౌలర్‌ను పక్కన పెట్టడం వల్ల గుజరాత్ బ్యాటర్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా లక్ష్యాన్ని ఛేధించగలిగారు. పంజాబ్ యాజమాన్యం, కెప్టెన్ ఈ వ్యూహాత్మక తప్పిదాలను సరిదిద్దుకోకపోతే ప్లేఆఫ్స్ రేసులో ఇబ్బందులు తప్పవు.

# "టీ-20 వరల్డ్ కప్" జట్టులో తెలుగమ్మాయి - అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిన యువతేజం!

## వచ్చే నెలలో టోర్నీ - శ్రీచరణి ఎంపికపై హర్షాతిరేకాలు

యువ క్రికెటర్ శ్రీచరణి టీ-20 వరల్డ్ కప్ జట్టుకు ఎంపికైంది. ఈ ఏడాది జూన్ 12 నుంచి ఇంగ్లండ్‌లో మహిళల టీ-20 ప్రపంచకప్ జరగనుంది. కడప జిల్లా వీఎన్‌పల్లె మండలం ఎర్రమల్లపల్లె గ్రామానికి చెందిన శ్రీచరణి గతేడాది ఉమెన్స్ వరల్డ్‌కప్‌లో భారత మహిళా జట్టు తరఫున అన్ని మ్యాచ్‌ల్లో ప్రతిభ కనబరచింది. కీలక సమయాల్లో ప్రత్యర్థుల వికెట్లు కూల్చడంతో పాటు పరుగులివ్వకుండా కట్టడి చేసి కోట్లాది అభిమానులను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఉమెన్స్ టీ-20 వరల్డ్ కప్‌కు జట్టులో మళ్లీ చోటు దక్కించుకోవడంపై జిల్లా క్రికెట్ అసోసియేషన్‌తో పాటు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భారత జట్టులో స్థానం దక్కించుకోవడం చాలా మంది కలగా భావిస్తుంటారు. అలాంటిది ఏకంగా ప్రపంచకప్ బరిలో దిగే అవకాశం వస్తే ఎలా ఉంటుందో కదూ! అందులోనూ అరంగేట్రం చేసిన కొన్ని నెలలకే ఈ అవకాశాన్ని దక్కించుకుంది తెలుగమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఈ స్పిన్నర్ భారత మహిళా జట్టు తొలిసారిగా వరల్డ్ కప్ గెలవడంలో కీలకపాత్ర పోషించింది. కడపకు చెందిన 21 ఏళ్ల శ్రీచరణి మొదట బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో ఖో క్రీడాకారిణి. క్రికెట్ ఆటకు ఉన్న క్రేజ్ కాస్తా ఆమెను ఇటు వైపు ఆకర్షించింది. ఫాస్ట్ బౌలర్‌గా కెరీర్ ఆరంభించిన శ్రీచరణి అందులో సఫలం కాకపోవడంతో స్పిన్నర్‌గా తనను తాను తీర్చిదిద్దుకుంది. దేశవాళీ పోటీల్లో బంతిని గిరగిరా తిప్పుతూ స్థిరంగా రాణించింది. ఈ నేపథ్యంలో గతేడాది మహిళా ఐపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ శ్రీచరణికి రూ.55 లక్షలు పెట్టి దక్కించుకుంది. ఈ ఏడాది మార్చిలో సీనియర్ మహిళల టోర్నీలో భారత్-బి జట్టు తరఫున ఆడినప్పటికీ జాతీయ జట్టుకు ఆడే అవకాశం త్వరగా దక్కడం తన ప్రతిభకు నిదర్శనం అని చెప్పుకోవచ్చు. లెఫ్ట్ ఆర్మ్ బౌలర్ కావడం, ఆడిన ప్రతి మ్యాచ్ లోనూ రాణిస్తుండడంతో భారత్ సీనియర్ జట్టు నుంచి ఆహ్వానం అందుకుని శ్రీలంకపై అరంగేట్రం చేసింది.

అనుకోకుండా వచ్చి




ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడం మామూలు విషయం కాదని సీనియర్లు చెప్తుంటారు. ఎంతో మంది సీనియర్లు, కొత్త ప్లేయర్లు రేసులో ఉండడంతో కొత్తగా వచ్చిన శ్రీచరణికి అవకాశం దక్కుతుందని ఎవరూ ఊహించలేదు. సెలక్టర్లు అనుభవం కన్నా నైపుణ్యానికి ప్రాధాన్యం ఇవ్వడంతో కల నెరవేరింది. తొలిసారిగా ఆడిన అంతర్జాతీయ మ్యాచ్ లో ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీలంక పిచ్‌లపై పట్టు సాధించింది. అత్యధిక వికెట్లు పడగొట్టకున్నా సెలెక్టర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ కీలకంగా మారింది. వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో ఆ జట్టు బ్యాటర్లను కట్టడి చేయడంలో శ్రీచరణి కీలక పాత్ర పోషించింది.

వైవిధ్యంతోనే

బ్యాటర్ల కదలికలను పసిగట్టడం, ప్రతి బంతినీ వైవిధ్యంగా విసరడం శ్రీచరణి ప్రత్యేకత. వ్యూహాత్మకంగా బంతి వేగాన్ని తగ్గించడంతో పాటు ఒక బంతిని స్పిన్ చేసి మరొక బంతిని నేరుగా వేయడం ద్వారా ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడేసేది. ఇప్పటిదాకా 17 వన్డేల్లో 22 వికెట్లు పడగొట్టిన శ్రీచరణి ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో దీప్తిశర్మ తర్వాత రెండో స్థానం దక్కించుకుంది. వరల్డ్ కప్ లో 9 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు తీసిన చరణి ఇదే జోరు కొనసాగిస్తే భారత్‌కు మరిన్ని విజయాలు అందించడం ఖాయం అని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఐపీఎల్‌లో 'గర్ల్‌ఫ్రెండ్ కల్చర్'పై బీసీసీఐ ఫైర్- కీలక నిర్ణయం తీసుకోనుందా?

**బీసీసీఐ పాలసీ ప్రకారం, కేవలం భార్యలు, కుటుంబ సభ్యులకు అనుమతి- ప్లేయర్స్ చర్యలపై చర్చ జరిపి నిర్ణయం- ఆ పరిణామాలకు ఐపీఎల్‌తో పాటు బీసీసీఐ ప్రతిష్ఠపై ప్రతికూల ప్రభావం!**




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో కొందరు ఆటగాళ్లు తమ గర్ల్ ఫ్రెండ్స్ తో తిరుగుతూ కనిపిస్తున్న ఫోటోలు, వీడియోలు తీవ్ర దుమారానికి దారితీస్తున్నాయి. ఈ విషయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్లేయర్స్ అంతా తమ ప్రియురాళ్లతో కలిసి టీమ్ బస్సుల్లో ప్రయాణిస్తూ, హోటళ్లలో బస చేస్తూ తరచుగా కనిపించడమే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో బీసీసీఐ చర్చలు జరిపి ఓ కీలక నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తుందని తెలిసింది. హార్దిక్ పాండ్య, యశస్వి జైస్వాల్, ఇషాన్ కిషన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి పలువురు ఆటగాళ్లు తమ స్నేహితురాళ్లతో కలిసి ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో తిరుగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారం బీసీసీఐ దృష్టికి చేరడంతో వెంటనే చర్యలపై చర్చ మొదలైనట్లు తెలుస్తోంది.

'అఫీషియల్ గర్ల్‌ఫ్రెండ్'

బీసీసీఐ పాలసీ ప్రకారం ఆటగాళ్లతో కలిసి ప్రయాణించడానికి, హోటళ్లలో బస చేయడానికి కేవలం భార్యలు, కుటుంబ సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుంది. అయితే, 'అఫీషియల్ గర్ల్‌ఫ్రెండ్'(అధికారికంగా ప్రకటించిన) అనే పేరుతో కొందరు అనుమతులు పొందుతున్నారన్న వార్తలు బోర్డును ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అసలు ఇలాంటి నిబంధన ఎక్కడి నుంచి వచ్చిందనే అంశంపై బీసీసీఐలోనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్

అలాగే కొంతమంది ఆటగాళ్ల భాగస్వాములు సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్లుగా ఉండటం కూడా వివాదానికి దారితీసింది. వారు గతంలో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినట్లు వచ్చిన ఆరోపణలు బీసీసీఐకి మరింత చిక్కులు తెచ్చాయి. ఇది యాంటీ కరప్షన్ యూనిట్‌కు కూడా ఆందోళన కలిగిస్తున్న అంశంగా మారింది. ఇదే సమయంలో కొందరు ఆటగాళ్లు తమ పార్టనర్స్‌తో వ్యక్తిగత విభేదాలకు దిగినట్లు, పోలీస్ ఫిర్యాదుల వరకూ వెళ్లినట్లు సమాచారం. ఈ పరిణామాలు ఐపీఎల్‌తో పాటు బీసీసీఐ ప్రతిష్ఠపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

దీనిపై సమగ్ర విచారణ అవసరం

"ఇప్పుడే ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో ఇది మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. జట్టు బస్సుల్లో కూడా ఆటగాళ్ల తమ గర్ల్‌ఫ్రెండ్స్ కోసం వేచి ఉండే ఘటనలు గమనించాం. ఇలాంటి అంశాలపై సమగ్ర విచారణ అవసరం" అని బీసీసీఐకి చెందిన ఒక అధికారి పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై బీసీసీఐ త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టే అవకాశముందని సమాచారం. నిబంధనలు ఉల్లంఘించిన ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకునే దిశగా బోర్డు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఆటగాళ్ల ప్రవర్తన మరోసారి చర్చనీయాంశంగా మారగా, బీసీసీఐ తీసుకునే నిర్ణయాలు ఇప్పుడు కీలకంగా మారాయి.

ఐపీఎల్ టికెట్ల కోసం స్కామ్ లు

ఇదిలా ఉండగా ఐపీఎల్ సీజన్ ప్రారంభమవగానే వాటితో పాటు వివిధ రకాల స్కామ్ లు కూడా మొదలవుతాయి. అందులో భాగంగా కొత్తగా ఐపీఎల్ టికెట్ల పేరుతో ఓ మోసం బయటపడింది. కొందరు మోసగాళ్లు ప్రముఖుల పేర్లతో ఫోన్ కాల్స్, నకిలీ అధికారిక లేఖలను ఉపయోగించి ఐపీఎల్ టికెట్లను సంపాదిస్తున్నారు. ఈ మేరకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసులు ఆ మోసాన్ని బట్టబయలు చేశారు.

అసలేం జరిగిందంటే?

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉప్పల్ స్టేడియంలో టికెట్ల కోసం అశోక్ అనే వ్యక్తి, మరో ఇద్దరితో కలిసి తాము న్యాయమూర్తులు, ఉన్నతాధికారులమంటూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యవర్గ సభ్యులకు ఫోన్ కాల్స్ చేశారు. పీఎంఓ, గవర్నర్ కార్యాలయం, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్, ముంబై క్రికెట్ అసోసియేషన్ పేర్లతో నకిలీ లేఖలు పంపించారు. అలా ఐపీఎల్ మ్యాచ్ టికెట్లు పొందేందుకు ప్రయత్నించారు. అనుమానం వచ్చిన హెచ్‌సీఏ వర్గాలు వర్గాలు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌కు సమాచారం అందించారు. దాంతో స్పెషల్ బ్రాంచ్, ఎస్‌ఓటీ పోలీసులు, హెచ్‌సీఏ కార్యవర్గసభ్యులతో కలిసి సంయుక్త ఆపరేషన్ చేపట్టారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు అశోక్ ఏపీలోని ప్రకాశం జిల్లా కందుకూరు ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. అతనితో పాటు మరో ఇద్దరు కూడా అదే ప్రాంతానికి చెందినట్లు సమాచారం.

# ఇటు ధోనీకి ఇచ్చిపేడేసి.. అటు రోహిత్, కోహ్లీల సరసన చేరిన రూ. 75 లక్షల ప్లేయర్..!

ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ పుంజుకుంది. వరుసగా మూడు విజయాలతో హ్యాట్రిక్ కొట్టి ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. అయితే, ఈ గెలుపు కంటే కూడా కేవలం రూ. 75 లక్షల కనీస ధరకు అమ్ముడైన మనీష్ పాండే సృష్టించిన చరిత్ర ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఏకంగా దిగ్గజం ఎంఎస్ ధోనీని వెనక్కి నెట్టి రోహిత్, కోహ్లీ సరసన పాండే నిలిచాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన కీలక పోరులో కేకేఆర్ 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తుది జట్టులోకి వచ్చిన మనీష్ పాండే బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోయినా, మైదానంలో అడుగుపెట్టడమే ఒక పెద్ద రికార్డుగా మారింది. ఐపీఎల్ ప్రారంభమైన 2008 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని 19 సీజన్లలోనూ భాగమైన అతి కొద్దిమంది ఆటగాళ్ల జాబితాలో మనీష్ పాండే చేరిపోయాడు. మీఅఅంప్ర ౹ాఖఅనవవ =వఫీశీఃఱ జం ఇప్తశీఅఱ: సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన కీలక పోరులో కేకేఆర్ 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తుది జట్టులోకి వచ్చిన మనీష్ పాండే బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోయినా, మైదానంలో అడుగుపెట్టడమే ఒక పెద్ద రికార్డుగా మారింది. ఐపీఎల్ ప్రారంభమైన 2008 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని 19 సీజన్లలోనూ భాగమైన అతి కొద్దిమంది ఆటగాళ్ల జాబితాలో మనీష్ పాండే చేరిపోయాడు. క్రికెట్ ప్రపంచంలో ఎంఎస్ ధోనీకి సాధ్యం కాని రికార్డును మనీష్ పాండే ఈ మ్యాచ్ ద్వారా సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో (ఐపీఎల్ 2026) ఇప్పటివరకు ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో, ఆయన 18 సీజన్లకే పరిమితమయ్యాడు. కానీ మనీష్ పాండే హైదరాబాద్‌పై మ్యాచ్‌తో తన 19వ సీజన్‌ను అధికారికంగా ప్రారంభించాడు. విరాట్ కోహ్లీ: 19 సీజన్లు (ఆర్సీబీకే పరిమితం), రోహిత్ శర్మ: 19 సీజన్లు (వివిధ జట్లు), మనీష్ పాండే: 19 సీజన్లు (మొదటి మ్యాచ్‌తో రికార్డు పూర్తి). క్రికెట్ ప్రపంచంలో ఎంఎస్ ధోనీకి సాధ్యం కాని రికార్డును మనీష్ పాండే ఈ మ్యాచ్ ద్వారా సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో, ఆయన 18 సీజన్లకే పరిమితమయ్యాడు. కానీ మనీష్ పాండే హైదరాబాద్‌పై మ్యాచ్‌తో తన 19వ సీజన్‌ను అధికారికంగా ప్రారంభించాడు. విరాట్ కోహ్లీ: 19 సీజన్లు (ఆర్సీబీకే పరిమితం), రోహిత్ శర్మ: 19 సీజన్లు (వివిధ జట్లు), మనీష్ పాండే: 19 సీజన్లు (మొదటి మ్యాచ్‌తో రికార్డు పూర్తి). మనీష్ పాండే ఐపీఎల్ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే పేరు. ఎందుకంటే ఐపీఎల్‌లో సెంచరీ సాధించిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్ ఆయనే. 2009లో ఆర్సీబీ తరఫున ఆడుతూ ఆయన ఈ ఘనత సాధించాడు. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఆరు వేర్వేరు జట్లకు ప్రాతినిధ్యం వహించినప్పటికీ, కేకేఆర్‌తో ఆయనకు విడదీయలేని అనుబంధం



ఉంది. ఈ సీజన్‌లో కేవలం రూ. 75 లక్షల బేస్ ప్రైస్‌కే కేకేఆర్ అతడిని కొనుగోలు చేయడం విశేషం. మనీష్ పాండే ఐపీఎల్ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే పేరు. ఎందుకంటే ఐపీఎల్‌లో సెంచరీ సాధించిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్ ఆయనే. 2009లో ఆర్సీబీ తరఫున ఆడుతూ ఆయన ఈ ఘనత సాధించాడు. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఆరు వేర్వేరు జట్లకు ప్రాతినిధ్యం వహించినప్పటికీ, కేకేఆర్‌తో ఆయనకు విడదీయలేని అనుబంధం ఉంది. ఈ సీజన్‌లో కేవలం రూ. 75 లక్షల బేస్ ప్రైస్‌కే కేకేఆర్ అతడిని కొనుగోలు చేయడం విశేషం. ఈ లో స్కోరింగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యాన్ని కేకేఆర్ అలవోకగా ఛేదించింది. కెప్టెన్ అజింక్యా రహానే 43 పరుగులతో నిలకడగా ఆడితే, యువ ఆటగాడు అంగ్‌క్రిష్ రఘువంశీ మెరుపు దాడి చేశాడు. రఘువంశీ కేవలం 47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 59 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మిడిలార్డర్ బలంగా ఉండటంతో మనీష్ పాండేకు బ్యాటింగ్ చేసే అవసరమే రాలేదు. ఈ లో స్కోరింగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యాన్ని కేకేఆర్ అలవోకగా ఛేదించింది. కెప్టెన్ అజింక్యా రహానే 43 పరుగులతో నిలకడగా ఆడితే, యువ ఆటగాడు అంగ్‌క్రిష్ రఘువంశీ మెరుపు దాడి చేశాడు. రఘువంశీ కేవలం 47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 59 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మిడిలార్డర్ బలంగా ఉండటంతో మనీష్ పాండేకు బ్యాటింగ్ చేసే అవసరమే రాలేదు. వరుసగా మూడు విజయాలు సాధించినప్పటికీ కేకేఆర్ పరిస్థితి ఇంకా ఆశాజనకంగా లేదు. సీజన్ ఆరంభంలో వరుస ఓటములు జట్టును దెబ్బతీశాయి. ఇప్పుడు ఏవైనా అద్భుతాలు జరిగితే తప్ప కేకేఆర్ ప్లేఆఫ్స్‌కు వెళ్లడం కష్టం. అయినప్పటికీ, సీనియర్ ఆటగాడు మనీష్ పాండే వంటి అనుభవజ్ఞులు జట్టులో ఉండటం డ్రెస్సింగ్ రూమ్ వాతావరణాన్ని మెరుగుపరుస్తుందని యాజమాన్యం భావిస్తోంది. వరుసగా మూడు విజయాలు సాధించినప్పటికీ కేకేఆర్ పరిస్థితి ఇంకా ఆశాజనకంగా లేదు. సీజన్ ఆరంభంలో వరుస ఓటములు జట్టును దెబ్బతీశాయి. ఇప్పుడు ఏవైనా అద్భుతాలు జరిగితే తప్ప కేకేఆర్ ప్లేఆఫ్స్‌కు వెళ్లడం కష్టం. అయినప్పటికీ, సీనియర్ ఆటగాడు మనీష్ పాండే వంటి అనుభవజ్ఞులు జట్టులో ఉండటం డ్రెస్సింగ్ రూమ్ వాతావరణాన్ని మెరుగుపరుస్తుందని యాజమాన్యం భావిస్తోంది. వయస్సు పెరుగుతున్నా, ఐపీఎల్ వేలంలో పెద్దగా ధర పలకకపోయినా మనీష్ పాండే తన ఫిట్‌నెస్‌తో 19 సీజన్ల పాటు కొనసాగడం చిన్న విషయం కాదు. ధోనీ వంటి దిగ్గజాన్ని ఒక రికార్డులో అధిగమించడం పాండే పట్టుదలకు నిదర్శనం. రాబోయే మ్యాచ్‌ల్లో పాండే తన బ్యాట్‌తో కూడా మెరిస్తే కేకేఆర్ అభిమానులకు అంతకంటే కావాల్సింది ఏముంది! వయస్సు పెరుగుతున్నా, ఐపీఎల్ వేలంలో పెద్దగా ధర పలకకపోయినా మనీష్ పాండే తన ఫిట్‌నెస్‌తో 19 సీజన్ల పాటు కొనసాగడం చిన్న విషయం కాదు. ధోనీ వంటి దిగ్గజాన్ని ఒక రికార్డులో అధిగమించడం పాండే పట్టుదలకు నిదర్శనం. రాబోయే మ్యాచ్‌ల్లో పాండే తన బ్యాట్‌తో కూడా మెరిస్తే కేకేఆర్ అభిమానులకు

